# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 25, ఏప్రిల్ 2025 | 16 పేజీలు


## రైతు శ్రేయస్సు కోసమే భూ భారతి నూతన చట్టం



కలెక్టర్ పమేలా సత్పతి

16లో..

# పరివేత షురూ..?

రణరంగంగా మారిన కర్రెగుట్టలు

గుట్టలపై చక్కర్లు కొడుతున్న హెలికాప్టర్లు

మూడురోజులుగా కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి.. ఇద్దరు జవాన్లకు గాయాలు

అడవిలోకి వెళ్లవద్దని ఆదివాసీలకు హుకుం ఇళ్లకే పరిమితం.. దీనంగా ఆదివాసీ చిన్నారులు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: తెలంగాణ చత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలు అటవి ప్రాంతం రణరంగంగా మారింది.మావోయిస్టు తెలంగాణా చత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన సీనియర్ మావోయిస్టు సభ్యులు కేంద్రకమిటీ సభ్యులు కర్రెగుట్టలను సేఫ్ జోన్ గా భావించి ఆ ప్రాంతంలో తలదాచుకున్నట్లు కేంద్ర రాష్ట్ర ఇంటిలిజెన్సీ వర్గాల సూచనలతో గత మూడురోజులు గా కర్రెగుట్టలు ను చుట్టుముట్టాయి భద్రతా బలగాలు.సుమారు రెండువేలకు పైగా విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న కర్రెగుట్టలను భద్రతా బలగాలు నాలుగు వైపులా చుట్టుముట్టి సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది.గురువారం హెలీకాప్టర్లు డ్రోన్ల సహాయంతో మావోల స్థావరాలను లక్షంగా చేసుకొని పెద్దఎత్తున బాంబులు వేయడంతోపాడు కూబింగ్ చేపట్టడంతో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతిచెందగా ఇద్దరు జవాన్లకు గాయలైనట్లు తెలిసింది. పెద్ద ఎత్తున మావోలు గాయపడే అవకాశాలున్నాయి.





2లో..

## భూ సమస్యల సత్వర పరిష్కారమే భూ భారతి

రైతులకు భూ హక్కుల హామీ, డిజిటల్ కార్డులతో భూవివాదాలకు చెక్

భూభారతి చట్టం అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ సత్యప్రసాద్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



16లో..

## రేణికుంట వద్ద ఘర రోడ్డు ప్రమాదం



2లో..

లారీ ఆటో డీ ఆటో డ్రైవర్, మహిళ మృతి, ఐదుగురికి గాయాలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త: తిమ్మాపూర్ మండలం రేణికుంట పరిధిలోని రాజీవ్ రహదారిపై గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ, ఆటో ఢీకొని ఇద్దరు మృతిచెందగా, ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. రేణిగుంట శివారులోని ఆర్కే ఇండస్ట్రీస్ రైస్ మిల్ నుండి లోడుతో TS 02 UD 8729 నంబర్ గల లారీ రాజీవ్ రహదారి పైకి రావడంతో బెజ్జంకి నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న TS 02 UE 0940 నంబర్ గల ఆటో డీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ కాసర్ల తిరుపతి(58) అక్కడికక్కడే మృతిచెందగా ఆసుపత్రిలో చికిత్స పొందుతు బెజ్జంకి క్రాసింగ్‌కి..

## పెండింగ్ సాదా బైనామాలకు భూ భారతితో పరిష్కారం



16లో..

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

భూ భారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న కలెక్టర్

గంభీరావుపేట, ప్రభాతవార్త: పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులు నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతితో పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. గురువారముగంభీరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమానికి ..

# ఏరివేత షురూ..?

మొదటి పేజి తరువాయి..

అయితే ఈ ఎన్ కౌంటర్ ను బస్తర్ ఐజి సుందర్ రాజ్ ధృవీకరించారు.

### గుట్టలపై చక్కర్లు కొడుతున్న హెలికాప్టర్లు..

గురువారం కర్రెగుట్టల సమీపంలోని చిన ఉట్లపల్లి పెద ఉట్లపల్లి బీమారంపాడు పూజరికాంకేర్ గ్రామాలకు వెళ్లిన మీడియా బృందానికి ఆ గ్రామాల్లో నిషిద్ధ వాతావరణం నెలకొంది. మూడురోజులుగా ఆయా గ్రామాల్లోని ప్రజలు ఇళ్లకే పరిమితం అయ్యామని పోలీసులు గ్రామాలు విడిచి అటవి ప్రాంతంలోని వెళ్లవద్దని ఆదేశించారని తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు చెయ్యాలో పాలుపోని స్థితిలో ఇళ్లలోనే ఉంటున్నామని తెలిపారు.

### కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

కర్రెగుట్టలనే లక్ష్యంగా చేసుకొని గత మూడురోజులుగా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుంది. మరో రెండురోజులు సెర్చ్ ఆపరేషన్ కొనసాగనున్నట్లు తెలుస్తుంది.

### టార్గెట్ హిడ్మా....

పిఎల్ జి ఏ మొదటి బెటాలియన్ కమాండర్ మోస్టు వాంటెడ్ మాడ్వీ హిడ్మా అలియాస్ లక్షంగా ఆపరేషన్ కర్రెగుట్టలు సాగుతున్నట్లు సమాచారం. కర్రెగుట్టల్లో హిడ్మా ఉన్నట్లు నిఘా వర్గాలు పసిగట్టడంతోనే ఆపరేషన్ హిడ్మా లక్షంగానే కూబింగ్ నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. బస్తర్ ఐజి సుందర్ ముగ్గురు మహిళా మావోయిస్టు చనిపోయారని ప్రకటించిన నేపద్యంలో వారు పిఎల్ జి ఏ మొదటి బెటాలియన్ సభ్యులుగా బావిస్తున్నారు. దీంతో ఖచ్చితంగా హిడ్మా ఉండవచ్చినా ఓ అంచనాకు వచ్చినట్లు రూడీ అవుతుంది. హిడ్మా కర్రెగుట్టల్లో ఉంటే మరికొందరు అగ్రనేతలు అక్కడే ఉండే అస్కారం లేకపోలేదు. ఈ క్రమంలో ఆపరేషన్ మరింత పకడ్బందీగా సాగే అవకాశం ఉంది. కర్రెగుట్టల్లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు తెలంగాణా రాష్ట్ర కమిటీ అగ్రనేతలు అక్కడే మకాం వేసినట్లు ఉన్నతాధికారులు ఓ అంచనాకు వచ్చారు. ఎన్ కౌంటర్ ఘటనా ప్రదేశంలో పెద్ద ఎత్తున ఆయుధాలు మందుగుండి సామాగ్రి ఇతర నిత్యవసర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు.

### ధీనంగా ఆదివాసీగా గ్రామాలు

చత్తీస్‌గఢ్ అటవి ప్రాంతంలోని కర్రెగుట్టల్లో జరుగుతున్న తాజా పరిస్థితుల్లో ఆదివాసీల జీవనం కడుదమనీయంగా తయారైంది. కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అన్న చందంగా ఉంది వారి జీవన గమనం.. తినడానికి నిత్యవసర వస్తువులు కావాలన్ని ఎటుపోలేని పరిస్థితి వెళ్దామంటే వెళ్లనీయరు తినాలన్నా కష్టతరమైన పరిస్థితి అటవి ప్రాంతంలోని బాంబుల మోతతో ఆదివాసీ చిన్నారుల పరిస్థితి అత్యంత దమనీయంగా మారింది. ఎన్నడూ చూడని శబ్ధాలు అలజడులతో అదివాసీలు బ్రతుకు జీవుడా అంటు జీవనాన్ని సాగిస్తున్నారు.

## భూక్య తండాలో త్రాగునీటి సౌకర్యం

### కలెక్టర్ అత్యవసర నిధులతో బోర్ మోటార్ మంజూరు

వీర్నపల్లి ప్రభాత వార్త :



మండలంలోని భూక్య తండా గ్రామంలో వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్యను తీర్చడానికి అత్యవసరంగా కలెక్టర్ నిధుల నుండి బోర్ మోటార్ మంజూరు చెంచి మంచినీటి సౌకర్యం కల్పించి బోర్ మోటార్ ప్రారంభించిన ఏ ఎం సి చైర్మన్ రాములు నాయక్, వైస్ చైర్మన్ లెంకల లక్ష్మన్, డైరెక్టర్ భూక్య మదన్ లాల్ నాయక్, ఎంపిడిఓ అబ్దుల్ వాజీద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు భూక్య తండా గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు

## ముగిసిన ఎస్టీ అభ్యర్ధుల సర్టిఫికెట్ల పరిశీల

వీర్నపల్లి ప్రభాత వార్త:



వీర్నపల్లి మండలంలో గురువారం రోజు కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ యువత అభివృద్దె ద్యేయంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువవికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న ఎస్టీ అభ్యర్ధుల సర్టిఫికెట్ల పరిశీలన ముగిసిందాని మండలం మొత్తం ఎస్టీ అభ్యర్ధుల నుండి 499 దరఖాస్తులు రాగ ఇంటర్వ్యులకు 373 మంది అభ్యర్ధులు మాత్రమే హాజరుకావడడం జరిగిందని మండల ఎంపిడిఓ అబ్దుల్ వాజీద్ ప్రకటించడం జరిగింది

## రేణికుంట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజి తరువాయి..

బీరెడ్డి నక్షత్రమ్మ(57) మృతి చెందినది. ఆటోలో ప్రయాణిస్తున్న సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండలం మాచాపూర్ కి చెందిన పొన్నం సాయి కిరణ్, బెజ్జంకి కి చెందిన ఆయిలీనేని నవీన్ రెడ్డి, దాచారం కి చెందిన కలిపాక మంజుల, బెజ్జంకి క్రాసింగ్ కు చెందిన బీరెడ్డి ఆనంద రెడ్డి, ఆటో డ్రైవర్ భార్య కాసర్ల కరుణ, కూతురు కరీంనగర్ కి చెందిన మడుపు మోనిక లకు గాయాలు అయ్యాయి. నలుగురు మహిళలు ఇద్దరు పురుషులకు గాయాలయ్యాయి గాయపడిన క్షతగాత్రులను ఆంబులెన్స్ లలో కరీంనగర్ లోని ఆసుపత్రికి తరలించారు. మృతురాలు నక్షత్రం కూతురు శౌరీలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ఎం డి ఎస్సై వివేక్ తెలిపారు. కాగా సంఘటన స్థలాన్ని కరీంనగర్ రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

### హెచ్కెఆర్ అంబులెన్స్ ఆలస్యం...

రేణికుంట టోల్ ప్లాజాకు రెండు కిలోమీటర్ల దూరంలో ప్రమాదం జరిగిన హెచ్ కె ఆర్ కి చెందిన అంబులెన్స్ ఆలస్యంగా రావడం పై వాహనదారులు



మండిపడుతున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుంటే రాజీవ్ రహదారికి చెందిన అంబులెన్స్ వారు నిరక్ష్యంగా వ్యవహరిస్తూ ఆలస్యంగా రావడం తో ప్రాణాలకే ముప్పు వచ్చిందని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు రాజీవ్ రహదారి పైన హెచ్ కె ఆర్ అంబులెన్ను తక్షణమే స్పందించేలా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.



### హెచ్కేఆర్ సిబ్బందికి ఏసీపీ వార్నింగ్...

రేణికుంట వద్ద ఉన్న టోల్ ప్లాజా సిబ్బందికి కరీంనగర్ రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ వార్నింగ్ ఇచ్చారు. రేణికుంట వద్ద జరిగిన రోడ్డు ప్రమాద సంఘటన స్థలానికి ఏసిపి వచ్చి పరిశీలించారు. అక్కడే ఉన్న టోల్ ప్లాజా సిబ్బందితో ఆయన మాట్లాడారు. ప్రమాదాలు జరిగే స్థలాలను ఇప్పటికే గుర్తించి హెచ్కెఆర్ కి సూచనలు చేయడం జరిగిందని,.అయినా స్పందించకపోవడంపై ఆయన సిబ్బందికి వార్నింగ్ ఇచ్చారు. ప్రమాదాలు జరిగితే హెచ్కెఆర్ వారినే బాధ్యులను చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. రాత్రి వేళల్లో డివైడర్ల వద్ద లైటింగ్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే లైట్లు ఏర్పాటు చేయాలని ఎల్ఎండి పోలీస్ స్టేషన్ నుండి హెచ్ కె ఆర్ యాజమాన్యానికి లెటర్ రాయడం జరిగిందని, ఇప్పటివరకు స్పందించలేదని ఆయన అన్నారు. సమ యజమానుయానికి చెబుతామని హెచ్ కె ఆర్ సిబ్బంది తెలిపారు.

## పోచమ్మ తల్లిని దర్శించుకున్న కాంగ్రెస్ నేత పొన్నం లక్ష్మణ్

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం కస్బెకట్కూర్ గ్రామం(చింతల్లపల్లి)లో నూతనంగా నిర్మించిన ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో గ్రామ మాజీ సర్పంచ్,కాంగ్రెస్ నేత పొన్నం లక్ష్ మ్మణ్ గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని మొక్కలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## అనుమానస్పద స్థితిలో ఇరువురు వ్యక్తుల మృతి





గంభీరావుపేట, ప్రభాతవార్త:

అనుమానస్పద స్థితిలో ఇరువురు వ్యక్తులు మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని గజ సింగవరం గ్రామానికి చెందిన ఉల్లి శ్రీకాంత్ (36), చెరుకూరి రేఖ(26) వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఒకరు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా, మరొకరు అనుమానస్పద స్థితిలో మృతి చెందినట్లు తెలిసింది. విషయం తెలిసిన వెంటనే ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్, స్థానిక ఎస్సై ప్రేమానందం సంఘటన స్థలానికి వెళ్లి విచారిస్తున్నారు. మృతికి గల కారణాలు తెలియ రాలేదు.

## బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ విడుదల

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

నెల 27 న వరంగల్ లో జరిగే బి ఆర్ ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ ను నాయకులు గురువారం ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పల్లె నర్సింహా రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ వేణు, చెరుకుపెల్లి రాజిరెడ్డి, బొల్లవేని రమేష్, ఉడుతల వెంకన్న, గుండ ముత్తయ్య,కముటము రాములు, ఏనుగుల బుచ్చయ్య,బిల్లవేని పర్శరాం,ఆరే కొమురయ్య, ఎర్రవెల్లి మల్లయ్య,సావనపెల్లి అనీల్, గొట్టెపర్తి పర్శరాం,ర్యాగటి రమేష్,పండుగ భాస్కర్, కుడుముల నాగరాజు, బర్ల తిరుపతి,శ్రీనివాస్ రెడ్డి,చొప్పరి శ్రీధర్, దోంతుల శంకర్,కొమ్ము కనకయ్య,తిరుపతి, రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాలకు చేయూ

గంభీరావుపేట, ప్రభాతవార్త

:గంభీరావుపేట మండలం పెద్దమ్మ అటవీ ప్రాంతంలోని మూగజీవాలకు గురువారము తమ వంతు చేయూత అందించారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆరాధన దినోత్సవం పురస్కరించుకొని ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ సత్యసేవ సమితి ఆధ్వర్యంలో మూగజీవాలకు అరటి పండ్లు, మంచినీళ్ల ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి కన్వీనర్ కూర రవి, సభ్యులు కొండ రమేష్, బిక్షపతి, శ్రీనివాస్, దేవేందర్, హర్షవర్ధన్, దేవేంద్ర, స్పందన, విజయ,స్వరూప, స్వప్న పాల్గొన్నారు.



# రైతు జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు**

**-కొనుగోలు కేంద్రాల ప్రారంభం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రైతు జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అన్నారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్, సబ్బితం, రంగాపూర్, అందుగులపల్లి గ్రామాల్లో గురువారం సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి, చెమటోడ్చి పండిరచిన రైతుల కష్టార్జితాన్ని గత ప్రభుత్వంలోని పెద్దలు కటింగ్‌ల పేరిట ఏ విధంగా అవినీతికి పాల్పడ్డారో ప్రజలందరికీ తెలుసునని అన్నారు. తాము పూర్తి పారదర్శ కంగా రైతులకు న్యాయం చేకూర్చేందుకు పనిచే స్తున్నామని చెప్పారు. అధికారంలో లేనప్పుడు వడ్ల కటింగ్‌లకు వ్యతిరేకంగా పోరాటం చేశామని, ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మాటకు కట్టుబడి, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఎక్కడ కటింగ్లు లేకుండా వడ్ల కొనుగోలు జరుపుతు న్నామని చెప్పారు. కొనుగోలు కేంద్రాలలోకి ధాన్యం తీసుకువచ్చి తమ తమ సీరియల్ నంబర్ పొంది రైతులు నిరంధిగా ఉండవచ్చని, రైతు పంట తూకం అయిన 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సారి కూడా సన్న వడ్లకు బోనస్ అందిస్తామని చెప్పారు. గత సీజన్లో సన్న వడ్ల బోనస్ రాష్ట్ర మొత్తం మీద ప్రభుత్వం రైతులకు 1234 కోట్ల రూపాయలు అందించగా, అందులో ఒక్క పెద్దపల్లి నియోజకవర్గంలోనే అత్యధికంగా 59 కోట్ల 65 లక్షల రూపాయల బోనస్ ను రైతులు పొందారని చెప్పారు. త్వరలోనే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు, గ్రామస్తులు తదితరు లున్నారు.

# నేరాలు-దారుణాలు

## శాతవాహన యూనివర్సిటీ లో అగ్నిప్రమాదం

**-అగ్నికి ఆహుతయిన వృక్షాలు**

**-భయాందోళనకు గురైన విద్యార్థులు**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



శాతవాహన యూనివర్సిటీ ప్రాంగణంలో గురువారం అగ్నిప్రమాదం సంభవించింది. వేసవికాలం కావడంతో ఎండలు విపరీతంగా పెరిగి పోయి ప్రమాదానికి కారణమైనట్లు తెలుస్తుంది. ఒక వైపు విద్యార్థులకు పరీక్షలు జరుగుతుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగి వ్యాపించాయి. యూనివర్సిటీ ప్రాంగణంలో పెద్దయెత్తున చెట్లు వుండగా మంటలు చెలరేగి భారీవర్షాలు అగ్నికి ఆహుతయ్యాయి. సిబ్బంది సకాలంలో స్పందించి ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. వెంటనే అక్కడకు చేరుకున్న ఫైర్ ఇంజన్ మంటలను అదుపుచేసే ప్రయత్నం చేసినప్పటికీ మంటలు అదుపులోకి రాలేదు. మానకొండూరు ఫైర్ ఇంజన్ ను కూడా రావడంతో మంటలు అదుపులోకి వచ్చాయి. పరీక్షల సమయం కావడంతో అగ్నిప్రమాదం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారు. మంటలు ఆర్పివేయడంతో యూనివర్సిటీ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

# ఉగ్రవాదుల దాడి పిరికిపందెల చర్య

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యం రావు**


పెద్దపల్లి, ప్రభాతవార్త:

జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులు జరిపిన దాడి పిరికిపందెల చర్యని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యం రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్లేకార్డులతో గురువారం నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాశ్మీర్ పహల్గాం ఉగ్రవాదుల కాల్పుల్లో దాదాపు 28 మంది పర్యాటకులు చనిపోయారని, చాలా బాధాకరమైన విషయమని, ఉగ్రవాదుల చర్య ఏ రూపంలో ఉన్న రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు ఖండించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ దేశాన్ని చిన్నాభిన్నం చేయడానికి ఉగ్రవాదులు చేస్తున్న చర్యలకు ప్రతి చర్యగా ఉగ్రవాదులను తుదిముట్టించడానికి భారతీయ మిలటరీ సైన్యాన్ని పెంచవలసిన అవసరం ఉందని అన్నారు. అందులో ఉన్న పోస్టులు భర్తీ చేయడం కూడా ఎంతైనా అవసరం ఉందని అన్నారు. ఇదే సందర్భంలో ఒక భారతీయ పౌరుడిగా ప్రతి భారతీయుడు ఉగ్రవాదుల చర్యలు ఖండిరచవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కేంద్ర భారత ప్రభుత్వం ఉగ్రవాదుల దాడి ఘటనకు తప్పకుండా ప్రతిఘటన చర్య తీసుకునేటట్టు చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో భారత దేశంలో ఎక్కడ కూడా ఉగ్రవాదుల దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంఘటన పట్ల సిపిఎం పార్టీ పక్షాన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కల్లెపల్లి అశోక్, సీపల్లి రవీందర్, నాయకులు జిల్లాల ప్రశాంత్, మొదుంపల్లి శ్రావణ్, ఎస్. దిలీప్, నవీన్, సూరజ్, ఎండి. ఖాజా తదితరులు పాల్గొన్నారు.




## అల్లునూర్‌లో ఆరబోసిన వరి ధాన్యం చోరి

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా, అలుగునూర్ గ్రామానికి చెందిన ముంజ రాములు అనే రైతుకి చెందిన సుమారు 60బస్తాల వరకు వడ్లను బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. రాములు రెండు రోజుల క్రితం వరి కోసి, గ్రామంలోని వెంకటేశ్వర కాలనీ సమీపాన గల ఓ ఖాళీ స్థలంలో ధాన్యం ఆరబోశాడు. గత రాత్రి దొంగలుపడి వడ్లు ఎత్తుకపోగా, సుమారు 50 వేల వరకు నష్టం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా.. కొన్ని రోజులుగా అలుగునూర్ లో ద్విచక్ర వాహనాలు సైతం చోరీకి గురయ్యాయి. వరుసగా జరుగుతున్న చోరీలతో గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

# సీ.ఎం.ఆర్.ఎఫ్ కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలోని లక్ష్మీ ్మ ప్రసన్న ఫంక్షన్ హాల్లో గురువారం ఓదెల మండలానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 74 మంది కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ లబ్దిదారులకు 74లక్షల 8 వేల584/ విలువ గల చెక్కులను అలాగే 124 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్దిదారులకు 32 లక్షల 31 వేలు లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు అనంతరం ఓదెల మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం యొక్క నూతన కామన్ నిర్మాణం కోసం భూమిపూజ చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునీత ఎంపీడీవో జి తిరుపతి మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచి ఆకుల మహేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకట్ల మొండయ్య ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణరెడ్డి మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవికుమార్ మాజీ సర్పంచ్లు అంకం రమేష్ పుప్పాల శంకర్ ఆవుల ముత్తయ్య పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ బైరి రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు చొప్పరి రాజయ్య తిప్పారపు సంపత్ గడి గొప్పుల సంతోష్ అల్లం సతీష్ దాసరి కోటి రెడ్డి రజనీకాంత్ బొంగొని శ్రీనివాస్ గౌడ్ కంకణాల భాస్కర్ రెడ్డి తీర్థాల వీరయ్య మార్కా సతీష్ మీనుగు సంతోష్ రాచర్ల రాకేష్ తాళ్లపల్లి సునీల్ సింగిల్ విండో డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు లబ్దిదారులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడ్డ ఇద్దరిపై కేసు నమోదు

చందుర్తి ఏప్రిల్ 24 ప్రభాతవార్త:

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన నాగుల రాజు అనే వ్యక్తిపై దాడికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్సై అంజయ్య తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం రాజు పశువులకు దాన పెట్టే విషయం లో గొడవ పడడంతో భార్య తన కుమారుని తీసుకొని తల్లి గారి ఊరైన సనుగులకు వెళ్ళింది. దీంతో రాజు సనుగుల గ్రామంలోని తన భార్య వద్దకు వెళ్లగా మామ బూర్ల మల్లయ్య, బామ్మర్ది బూర్ల పవన్ లు రాజు ను కర్రతో చితిక బాదడంతో తలకు, చేతికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో వేములవాడలోని ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనపై బాధితుడు రాజు ఫిర్యాదు మేరకు మల్లయ్య, పవన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# మాతృ మరణాలపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో మాతృ మరణాలపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, చైర్ పర్సన్ డాక్టర్ జి. అన్న ప్రసన్న కుమార్ మాట్లాడుతూ జిల్లాలో జరిగిన రెండు మాతృ మరణాల కారణాలపై స్థానిక సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. మాతృ మరణాలు నివారించేందుకు గర్భిణీలను ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయుట, నాలుగు ఎఎన్‌సి పరీక్షలను చేయించడం, బర్త్ ప్లానింగ్ చేయడం, హైరిస్కు గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి తగిన చికిత్సలను ఆస్పత్రిలో అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ వాణిశ్రీ, గైనకాలజిస్టులు డాక్టర్ సదానందం, డాక్టర్ స్రవంతి, డాక్టర్ శ్రీదేవి, సంబంధిత వైద్యాధికారులు డాక్టర్ మమత, డాక్టర్ మాణికేశ్వర్ రెడ్డి, వి. జమున, నర్సింగ్ సూపరింటెండెంట్, సిబ్బంది పాల్గొన్నారు

# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

**రెండు టీవీఎస్ ఎక్సెల్**

**ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల మండలం రూరల్ ధరూర్ గ్రామానికి చెందిన కొత్తపెల్లి లక్ష్మి ్మ తన ఇంటి ముందు పార్కు చేసిన ద్విచక్ర వాహనాన్ని రాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించినారని అదేవిధంగా నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కదర్ల నరసింహ చారి యొక్క ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న ద్విచక్ర వాహనాన్ని నిన్న రాత్రి సమయంలో ఎవరో గుర్తుతెలియని దొంగ దొంగలించినారని ఫిర్యాదు చేయడంతో జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు గడ్డం ఆంజనేయులు తండ్రి పేరు కృష్ణ 36 సంవత్సరాలు ఆర్ /ఓ వాణినగర్ జగిత్యాల పట్టణానికి చెందిన ధరూర్ గ్రామ బైపాస్ రోడ్ వద్ద వాహన తనికి చేసేటప్పుడు నిందితుడిని పట్టుకొని అతని వద్ద నుండి రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనపరచుకొని రిమాండ్ కు తరలించిన జగిత్యాల రూరల్ పోలీసులు

## కోతుల దాడిలో రైతుకు గాయాలు

కొనరావుపేట, ప్రభాతవార్త:

కొనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన రైతుపై కోతులు దాడి చేశాయి. గ్రామానికి చెందిన పుట్ట రాజారాం రెడ్డి అనే రైతు వ్యవసాయ క్షేత్రం వద్ద కూరగాయలు సాగు చేస్తున్నాడు. గురువారం ఉదయం ఒక్కసారిగా వందలాది కోతులు పంటపై దాడి చేస్తున్నారు. వాటిని వెళ్లగొట్టేందుకు ఆ రైతు ప్రయత్నించగా, మూడు కోతులు రైతుపై దాడికి పాల్పడ్డాయి. కోతుల దాడిలో గాయపడిన రైతు కొనరావుపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స చేయించుకున్నాడు.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

### 164 గ్రాముల గంజాయి పట్టివేత

**కోరుట్ల, ప్రభాతవార్త** కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గంజాయి విక్రయిస్తానన్న సమాచారం మేరకు పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం బుధవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో కోరుట్ల ఎస్సై శీ.శ్రీకాంత్ కు వచ్చిన ఒక నమ్మదగిన సమాచారం ప్రకారం గాజుల లిఖేష్, ఓ మైనర్ బాలుడు కలిసి వారి అమ్మ నాన్న లు ఇచ్చే డబ్బులు జల్సాలకు సరిపోక ఇంకా సంపాదించాలని దురాలోచనకు వచ్చారు. దీనితో తక్కువ ధరకు నిషేధిత గంజాయిని కొనుగోలు చేసి దాని ద్వారా ఎక్కువ ధరకు అమ్ముకుందామని ఆలోచనలతో పై ఇద్దరు యువకులు గత కొన్ని రోజులుగా తక్కువ ధరకు గంజాయిని కొని దానిని కోరుట్ల పట్టణ , కోరుట్ల మండల, కథలాపూర్ మండల పరిసర గ్రామాలలో యువతకు గంజాయి తాగే అలవాటు ఉన్నవారికి గంజాయిని అమ్ముకుంటూ లాభాలు గడిస్తున్నారు. బుధవారం ఈ ఇద్దరు యువకులు తన వద్ద గల గంజాయిని కోరుట్ల పట్టణ, చుట్టుపక్కల గ్రామాలలో యువతకు అమ్ముట కొరకు నాందేడ్(మహారాష్ట్ర) లో తక్కువ ధరకు కొనుగోలు చేసి అక్కడి నుండి కోరుట్ల కు రైల్ లో రాగ కోరుట్ల రైల్వే స్టేషన్ లో తమ వద్ద ఉన్న గంజాయి తో యుక్తముగా కోరుట్ల ఎస్సై శీ.శ్రీకాంత్, సిబ్బంది పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు వారి వద్ద నుండి 164 గ్రాముల గంజాయి, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కోరుట్ల ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ యువత ఎవరు కూడా చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని, వాటికి అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. ఎవరైనా గంజాయిని త్రాగిన, కొన్న, అమ్మిన చట్టరిత్యా కఠిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి గురించి ఎవరైనా సమాచారం తెలియజేస్తే వారి సమాచారం గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి నిందితులను పట్టుకున్న కోరుట్ల ఎస్సై శ్రీకాంత్, సిబ్బందిని జగిత్యాల ఎస్పీ, మెట్పల్లి డిఎస్పి, కోరుట్ల సీఐ లు అభినందించారు.




# కొవ్వొత్తులతో నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

కాశ్మీర్లో పహాల్గం గ్రామంలో జరిపిన దాడికి నిరసనగా కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ తిరుమల గంగాధర్ అధ్యక్షతన కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో ప్రజలపై ఉగ్రవాదులు జరిపిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని మతోన్మాదులు హిందూ వాదులుగా గుర్తించుకున్న తర్వాత పర్యాటకులను కాల్చడం హేమమైన చర్యగా భావిస్తున్నామన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశంలో సంఘీభావం ప్రకటించడం పట్ల భారతదేశంలో శాంతియుత వాతావరణంలో ప్రజలు జీవిస్తున్నారని నిదర్శనమన్నారు. భారత జాతి ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి, సోగ్రాభి, మచ్చ



కవిత, మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్యనారాయణ, చిటిమెల్లి రంజిత్, దండవేణి వెంకట్, నజ్జు, కోరుట్ల వెంకటేశ్వర దేవాలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, నాయకులు కట్కమ్ దివాకర్, కోట గంగాధర్, గోడికే రాములు, నేతి శ్రీనివాస్, ఎంబేరి నాగభూషణం, పుప్పాల ప్రభాకర్, సంగ లింగం, మోర్తాడ్ లక్ష్మీ మ్నారాయణ, రిజ్వాన్, లోకిని వెంకట్, ఏఆర్ అక్బర్, పోతుగంటి శంకర్ గౌడ్, రాజోజి భూమయ్య, పసుల కృష్ణప్రసాద్, తెడ్డు విజయ్, పెండెం రమేష్, వాసం అజయ్, ముత్యాల గంగాధర్, గొల్లపల్లి ఎల్లయ్య, యూట్యూబ్ రాజు తదితరులు పాల్గొన్నారు

# చెరుకు ముత్తయ్య వర్ధంతి వేడుకలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



పట్టణం లోని జగిత్యాల జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చెరుకు సమ్మయ్య తండ్రి మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలకడుగు సంఘం వ్యవస్థాపకులు చెరుకు ముత్తయ్య 11వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మెట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కోరుట్ల నియోజకవర్గ జనరల్ సెక్రటరీ చెన్న మమత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి మాజీ పట్టణ అధ్యక్షులు కుతుబ్ పాష, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ అందే మారుతి బాబూజీ, జలకడుగు సంఘం, ఉమ్మడి ఆదిలాబాద్ అధ్యక్షులు చెరుకు మారుతి, మెదక్ ఉమ్మడి జిల్లా జల్లి ఏసు, సిద్దిపేట జిల్లా జిల్లా ప్రభాకర్, సిద్దిపేట పట్టణ ఉపాధ్యక్షులు బొందుల శ్రీనివాస్ ,కోరుట్ల పట్టణ అధ్యక్షులు జలగడుగు సంఘం వీరభద్ర శ్రీనివాస్ , నిర్మల్ పట్టణ జలగడుగు సంఘం ఉపాధ్యక్షులు, చెరుకు రమేష్ భీంగల్ పట్టణ అధ్యక్షులు జలగడుగు సంఘం చెంచుల పోశెట్టి ,ఆర్మూరు పట్టణ మాజీ అధ్యక్షులు వారాక నాడు పొన్ను స్వామి, చెరుకు రాము చెరుకు లక్ష్మణ్ కాంబినే చందు, పుప్పాల మహేష్ ,సందేపాక గంగాధర్, కళ్లెం బుజ్జయ్య , చెరుకు శ్రీశాంత్ ద్వారక నాడు సాయిలు, పాల్దేవ్ శ్రీకాంత్ ఘన పాల్గొన్నారు.

# కోరుట్ల బంద్ ప్రశాంతం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



జమ్మూ కాశ్మీర్లోని పహల్గాం ప్రాంతంలో ఉగ్ర మూకలు భారతీయుల ప్రాణాలు తీయడాన్ని వ్యతిరేకిస్తూ కోరుట్ల వాణిజ్య, వ్యాపార సంస్థలు గురువారం బందుకు పిలుపునిచ్చాయి. ఈ బందులో స్వచ్ఛందంగా వ్యాపార వాణిజ్య సంస్థలు తో పాటు చిన్న దుకాణాల నిర్వాహకులు సైతం బందు పాటించి వారి మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉగ్రవాదులు భారతీయులపై చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి ఘాతుకానికి పాల్పడ్డ ఉగ్రముకులపై భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. భారతీయులను చంపాలన్న ఆలోచన రాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలని, భారతదేశం అంటే ఉగ్ర మూకలు భయంతో విలవిలలాడేట్టు ప్రభుత్వ నిర్ణయం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యాపార, వాణిజ్య సంస్థలు, హిందూ సంఘ నాయకులు పాల్గొన్నారు

# జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

**భీమారం, ప్రభాతవా**



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి విజయ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నీరజ, పంచాయతీ కార్యదర్శి ఇలై చంద్ర మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దీనికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరోబార్‌తోగిటి సత్యనారాయణ, ఏఎన్ఎం శ్రీలత, ఎంఎల్ హెచ్పి శ్రీలత, ఆశ వర్కర్లు మరిపెల్లి శ్రీలత, పిల్లి గంగాజల, నల్ల వసంత, పడాల శకుంతల, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎరువు తయారీ కేంద్రాన్ని, ఎనిమల్ కేర్ సెంటర్ ల పరిశీలన

**కోరుట్ల, ప్రభాతవార్త**



కోరుట్ల పురపాలక సంఘంలోని జివిస్ గార్డెన్ దగ్గర గల ఎరువు తయారి కేంద్రాన్ని (కాంపోస్ట్ షెడ్), ఎనిమల్ కేర్ సెంటర్ లను మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల తయారీ కేంద్రంలో ఇంటి నుంచి వచ్చే తడి చెత్తను, మార్కెట్ నుంచి వచ్చే తడి చెత్త, కూరగాయల నుండి ఎరువు తయారు చేయడం జరుగుతుందని, రైతులు కేజీకి రూ.10చెల్లించి ఎరువు తీసుకెళ్లవచ్చున్నారు ప్రజలు ఇంటి నుండి తయారయ్యే వ్యర్థాలు తడి చెత్త, పొడి చెత్త గా వేరు చేసి, తడి చెత్తను ఆకుపచ్చ డబ్బాలో,పొడి చెత్తను నీలిరంగు డబ్బాలో వేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని, తడి చెత్తను కంపోస్ట్ సెంటర్ కు తరలించి ఎరువుగా తయారు చేస్తామన్నారు. పొడి చెత్తను డి.ఆర్. సి. సి సెంటర్ కు తరలిస్తామన్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయుటకు కోరుట్ల పట్టణ ప్రజలందరూ సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మహేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు...

# అసువులు బాసిన పర్యాటకులకు అశ్రునివాళి

**కథలాపూర్ ప్రభాతవార్త**



జమ్మూ కాశ్మీర్ పహల్గం లో ఉగ్రమూకల దాడిని ఖండిస్తూ, భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఉగ్రమూఖల దాడిలో అసువులు బాసిన పర్యాటకులకు అశ్రునివాళి అర్పించి, కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు హిందువులరా మేల్కొండి, ఉగ్రవాదం నశించాలి, పాకిస్థాన్ కుక్కలారా, ఖబర్దార్ ఖబర్దార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు, ప్రత్యేకంగా హిదువులను గుర్తించి దాడి చేయడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్, మండల అధ్యక్షులు మల్యాల మారుతి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ కథలాపూర్ మహేష్, గడ్డం జీవన్ రెడ్డి,దండిక లింగం, బూమయ్య, సంతారం,రాజేష్,శ్రీకర్,ప్రసాద్,గణేష్,శివ, శ్రీహరి, మల్లేష్,గంగమల్లయ్య, చారి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతీయుల ప్రాణాలను తీసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త** జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాం ప్రాంతంలో లష్కరే తహిబాకు చెందిన ఉగ్రవాదులు 26 మంది భారతీయుల ప్రాణాలు తీశారని, వారిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షి ంచాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, సీనియర్ పాత్రికేయులు గంగుల రాం గోపాల్, షికారి రామకృష్ణ, దొమ్మటి అంజు గౌడ్ లు అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కోరుట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మృతి చెందిన వారికి సంతాపంగా కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గం లో ఉగ్రమూకల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.



# సమస్య వస్తే పరిష్కారం దిశగా ఆలోచించాలి

-మానసిక నిపుణులు డాక్టర్ అశోక్ కుమార్

-మానసిక ఒత్తిడిని ఎదుర్కొనే నైపుణ్యాలపై పోలీసులకు అవగాహన శిబిరం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



వృత్తిపరంగా అత్యధిక ఒత్తిడి ఎదుర్కొనే రంగాలలో ఒకటి పోలీస్ శాఖ. ప్రజల రక్షణలో 247 విధులు నిర్వహించే పోలీసులు, నిత్యం ఒత్తిడులు, ప్రమాదాలు, సామాజిక ఒత్తిడి, కుటుంబాలకు దూరంగా గడపడం వంటి అనేక మానసిక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. దీని ప్రభావంగా డిప్రెషన్, ఆత్మహత్యా భావనలు వంటి మానసిక సమస్యలు వారికి ఎదురవుతున్నాయి వాటి నివారణ గురించి, వారి మానసిక ఆరోగ్యం కాపాడటం అనేది తక్షణ అవశ్యకతగా గుర్తించి రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ప్రఖ్యాత మానసిక నిపుణులు డాక్టర్ అశోక్ కుమార్ చే మానసిక ఆరోగ్య అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ , జిల్లా పోలీస్ అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మానసిక నిపుణుడు డాక్టర్ అశోక్ కుమార్ పోలీసు అధికారులు, సిబ్బంది ఎదుర్కొంటున్న వివిధ మానసిక ఒత్తిడుల పై సమగ్ర అవగాహన ఇచ్చారు. ముఖ్యంగా, నిరంతర ఒత్తిడిలో విధులు



నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఎలాంటి మానసిక సమస్యలు ఎదురవుతాయో, వాటిని ఎలా గుర్తించాలో, మరియు వాటిని పరిష్కరించుకునే మార్గాల, ఒత్తిడి నిర్వహణ, మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపు, మరియు కుటుంబ, వ్యక్తిగత జీవితానికి సమతుల్యత,ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ వంటి పలు అంశాల పై అవగాహన, పలు సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ .... మానసిక ఆరోగ్యం అనేది శారీరక ఆరోగ్యంతో సమానమైనదే. ముఖ్యంగా పోలీసుల వంటి బాధ్యతాయుతమైన ఉద్యోగాల్లో ఉండే వ్యక్తులు తమ మానసిక స్థితిని అర్థం చేసుకోవడం, అవసరమైన సమయంలో సహాయం తీసుకోవడం అత్యంత అవసరం అన్నారు. సమస్య వస్తే పరిష్కారం దిశగా ఆలోచించాలి తప్ప మానసిక వేదనకు గురికాకూడదుఅని సమస్య గురించి కుటుంబ సభ్యులతో, స్నేహితులతో గాని బంధువులకు తెలుపడం వల్ల అట్టి సమస్యకు పరిష్కారం దొరికే అవకాశం ఉంటుందని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో క్షేత్రస్థాయిలో పని చేసే పోలీస్ సిబ్బంది పాత్ర కీలకం అట్టి సిబ్బంది సంక్షేమానికి పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. పోలీస్ సిబ్బందికి శాఖపరమైన, వ్యక్తిగత సమస్య వుంటే నా దృష్టి కి తీసుకరావలని ఆయా సమస్యల పరిష్కరానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి సమస్యవచ్చిన దానికి పరిస్కారం ఉంటుందని,సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని అన్నారు. మీ భద్రత ,ఆరోగ్యం మాకు ముఖ్యమైనవి అని సిబ్బందికి భరోసా కల్పించారు.ఇటువంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించి సిబ్బందికి మానసిక ఉపశమనం కలిగించేందుకు కట్టుబడి ఉన్నాము అన్నారు.ఈ అవగాహన కార్యక్రమానికి సహకరించి జిల్లా పోలీసులకు విలువైనా సూచనలు చేసిన రాష్ట్ర ఆత్మహత్యలు నివారణ సంస్థ ఛైర్మన్ , సభ్యులకు జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మానసిక ఒత్తిడిని జయించడానికి మరియు ఆత్మహత్యల నివారణ గురించి చేయవలసిన సలహాలు సూచనలను గురించి సూచించే బ్రోచర్ను జిల్లా ఎస్పీ గారు ఆవిష్కరించారు.ఈ యొక్క కార్యక్రమ లో అదనపు ఎస్పి భీమ్ రావు ,డిఎస్పి రఘు చందర్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్ ,వేణు,ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, కృష్ణారెడ్డి శ్రీనివాస్ శ్రీధర్ రఫీక్ ఖాన్ మరియు ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కరువైన అధికారుల పర్యవేక్షణ

మామిడి మార్కెట్లో రైతులను మోసం చేస్తున్న వ్యాపారులు

-నిబంధనం పాటించని వ్యాపారులు

- తీవ్రంగా మోసపోతున్న మామిడి వ్యాపారులు

ఇఅధికారుల పర్యవేక్షణలో మామిడి కొనుగోలు జరగాలి

-మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మామిడికాయల కొనుగోలులో వ్యాపారులు ఇష్టా రాజ్యాంగ వ్యవహరించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో గురువారం మాజీ మంత్రి వర్యులు విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూజగిత్యాల జిల్లాలో వారి సాగుతో పాటు మామిడి, ఉద్యాన వన పంటలు పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారు.మామిడి విక్రయాల కోసం 2008-09 లో చల్ గల్ లోని 25 ఎకరాలు మామిడి మార్కెట్ కోసం కేటాయించినం.మామిడి మార్కెట్ తో ట్రేడర్లతో పాటు రైతులకు, కూలీలకు ఉపాధి కల్పించేవిధంగా మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మామిడి రైతులు దిగుబడి తగ్గడంతో పాటు ట్రేడర్లు ట్రేడింగ్ నిబంధనలు పాటించకపోవడంతో రైతులు తీవ్రం గా ఇబ్బందులు పడుతున్నారు. మామిడిలో నాణ్యత లోపిస్తుంది అని 5 శాతం సూట్ తీస్తున్నారు.. సూట్ తీసిన తర్వాత నాణ్యత నెపం తో మళ్ళీ గ్రేడింగ్ చేయడంతో రైతులు నష్టపోతున్నారు.వేలం పద్ధతి తో మార్కెటింగ్ శాఖ పర్యవేక్షణలో వేలం వేయకపోవడంతో వేలం నామ మాత్రమే అయింది. మార్కెట్ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. దీంతో వ్యాపారులు రైతులను తీవ్రంగా మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. అధికారికంగా కమిషన్ 4 శాతం.. అని పేర్కొంటూ, 10 శాతం దాకా విధిస్తున్నారు. మార్కెటింగ్ శాఖ లోపంతో రైతులు దోపిడికి గురి అవుతున్నారు.కేవలం ట్రేడర్లు వేలంలో పాల్గొంటే అది వేలమే కాదు.మార్కెటింగ్ శాఖ అధికారి పర్యవేక్షణలో జరిగితేనే వేలం..మామిడి మార్కెట్లో జరిగే అవకతవకలకు మార్కెటింగ్ అధికారులదే బాధ్యత.మామిడి మార్కెట్ లక్ష్యం నీరుగారకుండా రైతులకు అండగా నిలవాలి. మార్కెట్ లోని కూలీలకు మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత మార్కెటింగ్ శాఖ తీసుకోవాలి.మామిడి మార్కెట్ లోని కులీలకు వసతులు కల్పించడంలో కార్మిక శాఖ కూడా చొరవ తీసుకోవాలి.వ్యవసాయ మార్కెట్ లో




వెవింగ్ బ్రిడ్జి ఉన్నప్పటికీ మామిడి రైతులు బయటకు వెళ్లాల్సి రావడం తో రైతుల పై భారం పడుతోంది. వేలంలో ట్రేడర్లు అందరూ పాల్గొనాలి.. వేలం ద్వారా మాత్రమే మామిడి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.నాగపూర్ మార్కెట్ లో మామిడి కాయల ధర మార్కెట్ లో బోర్డు ఏర్పాటు చేయాలి.గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి మార్పు లేకపోవడం తో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళాను. ఇప్పటికే రైతులు ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతున్నారు.. మార్కెటింగ్ పర్యవేక్షణలో కొనసాగాల్సిన ట్రేడింగ్ ట్రేడర్ ఆధ్వర్యంలో జరుగుతోంది. మార్కెటింగ్ శాఖ ఆదాయం నష్టపోవడంతో పాటు,రైతులు పదింతలు నష్టపోతున్నారు.జిల్లా అధికారులు తరచూ మామిడి మార్కెట్ ను సందర్శించాలి.కూలీలకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించడం లేదని ఇట్టి విషయాన్ని లేబర్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని సంబంధిత వ్యాపారులపై తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గజంగి నందయ్య బండ శంకర్ చల్గల్ రాజేందర్, మన్సూర్ జగదీశ్వర్ గాజుల రాజేందర్ గుండా మధు, రఘువీర్ గౌడ్ స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన మాజీ మంత్రి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలో రాజ్ మహమ్మద్ నివాసం షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం జరిగి పూర్తిగా దగ్ధం కావడంతో వారి నివాసంలో పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి అనంతరం అధికారులతో ఫోన్ లో మాట్లాడి వారికి ప్రభుత్వ పరంగా వచ్చే సహాయం అందించాలని సూచించారు వారి వెంట రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జున్ను రాజేందర్ మాజీ ఎంపీటీసీ కర్నె భూమా రెడ్డి బొల్లె గంగారాం దొంగ మోహన్ రెడ్డి కర్నె మల్లారెడ్డి బేతి రాము ఉన్నారు.



# జగిత్యాల వార్త



## భూ భారతి చట్టం 2025పైన అవగహన సదస్సు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండల రూరల్ ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీ నాయకులు మండలగ్రామస్థాయి అధికారులు రైతులు మండల ప్రజలందరూ తేది. 26.04.2025 శనివారం రోజున ఉదయం 10:00 గంటలకు జగిత్యాల రూరల్ నందు గల పొన్నాల గార్డెన్ లో జగిత్యాల శాసన సభ్యులు జగిత్యాల జిల్లా కలెక్టర్ జగిత్యాల ఆర్ డి ఓ భూ భారతి చట్టం 2025 పైన అవగహన కల్పించనున్నారు కావున అందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని తహశీల్దార్ జగిత్యాల రూరల్ ఒక ప్రకటనలో తెలిపారు

## ఆయిల్ ఫాం సాగు పైన అవగాహన సదస్సు

-యశ్వంత రావు పేటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు

-ఉద్యాన అధికారి కందుకూరి స్వాతి

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లాలోని బీర్ పూర్ మండలంలో ఆయిల్ పాం సాగును ప్రోత్సహించడానికి జిల్లా లోని వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ మరియు లోహియా ఎడిబుల్ ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో ఆయిల్ పామ్ పంట మీద అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల నియోజకవర్గ ఉద్యాన అధికారి కందుకూరి స్వాతి మాట్లాడుతూ బీర్ పూర్ మండలంలో ఇదివరకే 200 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగును చేపట్టడం జరిగిందని కొత్తగా ఆయిల్ పామ్ పంట సాగు చేయడానికి ముందుకు వచ్చే రైతులకు చెట్లను 90 శాతం సబ్సిడీ పై, డ్రిప్ పరికరాలను బిసి, సన్న చిన్న రైతులకు 90 శాతం ఎస్సీ, ఎస్టి రైతులకు 100 పర్సెంట్ సబ్సిడీ, ఓసి పెద్ద రైతులకు 80 సబ్సిడీ మీద అందించడం జరుగుతుందని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గ ఉద్యాన అదేవిధంగా ఆయిల్ పామ్ తోటల్లో మొదటి 3 సంవత్సరాలు వరి తప్ప మిగతా పత్తి, మొక్కజొన్న, పసుపు, అరటి, బొప్పాయి, కూరగాయలు అంతరపంటలుగా వేసుకోవచ్చని, తోట నిర్వహణ నిమిత్తం ఒక ఎకరానికి సంవత్సరానికి రూ. 4200/ చొప్పున 4 సంవత్సరాల వరకు రైతుకు ఇవ్వబడునని తెలిపారు.ప్రస్తుతం ఆయిల్ పామ్ టన్ను ధర రూ. 21000/ ఉందని, ఎకరానికి ప్రతి సంవత్సరం కనీసం రూ. 1,00,000/ నికర ఆదాయం పొందవచ్చని తెలిపారు.బుగ్గారం మండలంలోని యశ్వంతరావుపేట గ్రామంలో ఫ్యాక్టరీ నెలకొలపుతున్నామన్నారు.ఇట్టి సమావేశంలో ,ఉద్యాన అధికారి కె. స్వాతి,ఏ.ఈ.ఓ శిరీష ,లోహియా కంపెనీ సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ ఎల్. రాజేష్, గ్రామ కార్యదర్శి రవి మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

-భద్రత వైఫల్యానికి కేంద్రం బాధ్యత వహించాలి

-యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల అజయ్ కుమార్

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జమ్మూ కాశ్మీర్లోని పహల్గాం ప్రాంతంలో అమాయక ప్రజలపై జరిగిన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర ఆవేదన కలిగిస్తుందని ఈ దాడిలో 25 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని ఈ ఘటనను కొడిమ్యాల మండల యువజన కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుందని మండల కాంగ్రెస్ యువజన శాఖ వైస్ ప్రెసిడెంట్ లింగాల అజయ్ అన్నారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ ఈ దాడి మానవత్వాన్ని మంట కలిపిందని విహార యాత్రలకు వెళ్లిన కుటుంబ సభ్యులపై పర్యటకులపై జరిగిన దాడిని మానవత విలువలపై జరిగిన దాడిగా చూడాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేంద్ర ప్రభుత్వం ఇగా వ్యవస్థ వైఫల్యానికి భద్రత వైఫల్యానికి కారణమని ఆయన అన్నారు భద్రత విభాగాన్ని మరింత బలోపేతం చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు తక్షణమే న్యాయం చేసి వారి కుటుంబాలకు ఎక్స్గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని అన్నారు. మండల యువజన కాంగ్రెస్ తరపున బాధితులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల సహకారం మరువలేనిది

## బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో సకలజనులతో పాటు జర్నలిస్టులు చేసిన సహకారం, కృషి,పనితీరును రాష్ట్రం ఎప్పటికి మరవదని,రాష్ట్ర ఏర్పాటులో వారి పాత్ర కీలకమని జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట సంజయ్ లు పేర్కొన్నారు.మెట్ పల్లి పట్టణంలోని ఆర్.బి సమావేశ మందిరంలో బీఆర్ఎస్ పార్టీ 25 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విలేకరులతో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 25 సంవత్సరాలుగా ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,స్థానిక రిపోర్టర్లు తమతో వెన్నుదన్నుగా ఉండి, ప్రజా సమస్యలపై ప్రతినిత్యం పోరాడి ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా నిలవడంలో తమదైన పాత్ర పోషించి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని, వారి సేవలను మరువమని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కోసం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తో పాటు సకలజనుల సమ్మెలో రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా ఎలక్ట్రానిక్ మీడియా,ప్రింట్ మీడియా లో పనిచేసే తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఉద్యమాన్ని ప్రతినిత్యం ప్రజలకు కళ్ళకు కట్టినట్టుగా చూపించి తమదైన భూమికను పోషించారని వ్యాఖ్యానించారు.ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా మీడియా ప్రతినిధులు ఎప్పటికప్పుడు ప్రజలకు ఉపయోగపడే,ప్రజా సమస్యలపై వార్తలను సేకరిస్తే,నియోజకవర్గ అభివృద్ధికి మరింత సహకారం అందించిన వారు అవుతారని అన్నారు.అనంతరం వరంగల్ లో ఈనెల 27న జరగబోయే పార్టీ ఆవిర్భావ సభను ఆశీర్వదించాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, మెటుపల్లి, ఇబ్రహింపట్నం, మల్లాపూర్, విలేఖరులు,తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ వాదులు విధుల బహిష్కరణ

మెట్ పల్లి టౌన్ ప్రభాత వార్త:
జమ్మూ కాశ్మీర్ లోని పర్యాటకులపై ఉగ్రదాడికి నిరసనగా మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం విధులకు దూరంగా ఉన్నారు. న్యాయస్థానం ప్రధాన ద్వారం వద్ద నిరసన చేపట్టి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదలు చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, దాడులకు పాల్పడ్డ ఉగ్రవాదుల్ని కఠినంగా శిక్షించి, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకువాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మరణించిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిముషాలు మోనం పాటించారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, జాయింట్ కార్యదర్శి గజేల్లి రాందాస్, క్యాసియర్ పడిగేల శ్రీనివాస్, ఎజిపి అబ్దుల్ హఫీజ్, సీనియర్ న్యాయవాదులు రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు, వడ్డేపల్లి శ్రీనివాసన్, బోడ లక్ష్మణ్, బద్దం లక్ష్మారెడ్డి, గడ్డం శంకర్ రెడ్డి, పుప్పాల



భానుమూర్తి, ఎలాల మధుసూదన్ రెడ్డి, ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, చిప్ప జనార్ధన్, రాజేష్ శెట్టి, బర్ల సంతోష్, మగ్గిడి హరిభూషన్, మన్నె గంగాధర్, గురిజెలా గోపి, కోలా అశోక్, గజభీంకార్ వెంకటేష్, సామ అనిరుద్, చింతకుంట శంకర్, నీరటి రమణ, వంగ వేణు, కోటగిరి చైతన్య, బత్తుల నవీన్, మోరపు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# వేసవి సెలవులలో క్రీడలను సద్వినియోగం చేసుకోండి

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త:



వేసవి సెలవులలో విద్యార్థిని విద్యార్థులు క్రీడలపై ఆసక్తి చూపాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని క్రీడాకారులతో ర్యాలీ స్టేడియం నుండి పట్టణంలో పురవీధుల నుండి ర్యాలీ నిర్వహిస్తూ క్రీడల వల్ల జరిగే లాభాలను జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు జి.రాందాస్, మరిపెల్లి కార్తీక్, క్రీడాకారులు ఈ ర్యాలీలో పాల్గొని తల్లిదండ్రులకు ప్రచార పత్రాలను ఇంటింటికి అందిస్తూ క్రీడలతో కలిగే లాభాలను వివరిస్తూ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఉచితంగా వేసవి క్రీడల శిక్షణ శిబిరం మెట్‌పల్లి మినీ స్టేడియం ప్రతిరోజు ఉదయం సాయంత్రం పంపించలని తల్లిదండ్రులను కోరారు.

# పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త:



139వ మేడే వాల్ పోస్టర్‌ను గురువారం ఎన్టీపీసీ ఐఎఫ్‌టియు కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు చిలుక శంకర్ మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురిచేసే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్, బిజెపి సర్కార్ తెచ్చే లేబర్ కోడ్ల రద్దుకై పోరాటాలని తీవ్రతరం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.బుచ్చన్న, జి.కుమార్, గుండు రాజయ్య, పి.రమేష్, జె.క్రిష్ణ, బిటి రెడ్డి, జె.సందీప్, ఓ.మనోహర్, జి.తిరుపతి తదితరులున్నారు.

# శరీరదాత జీగురు ఓదెలు సంస్మరణ సభ లో పాల్గొన్న ఎమ్మెల్యే

## బాడీ ఫ్రీజర్ గ్రామపంచాయతీకి అందజేత

ఓదెల ప్రభాతవార్త

శరీరధాత జిగురు ఓదెలు సంస్మరణ సభను ఓదెల మండలం,కొలనూరు గ్రామంలోని వారి స్వగృహంలో సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ సుల్తానాబాద్, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు , కవులు నలిమెల భాస్కర్ అన్నవరం దేవేందర్ బుర్ర తిరుపతి పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి అవగాహనకల్పించారు శరీర దాత జీగురు ఓదెలు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు ఫ్రీజర్ బాక్స్ తీసుకురావా ముఖ్య అతిథిగా పాల్గొన్నా ఎమ్మెల్యే విజయ రమణారావు బాడీ ప్రిజర్ బాక్స్ ను ఆవిష్కరించి కొలనూరు గ్రామ పంచాయతీ కార్యదర్శికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీ.శే.జీగురు ఓదెలు శరీర దాన ఆశయాన్ని నెరవేర్చిన భార్య కనకలక్ష్మి, కుమారులు కోడండ్లు నాగయ్య మాలతి,అయిలయ్య అరుణ, రవీందర్ కళ్యాణి, రాంచందర్ కుమారి,అల్లుడు కుమార్తె లక్ష్మీ రమేష్ మరియు మనుమలు మనుమరాండ్లకు అభినందనలు తెలిపారు.అతిథులుగా వచ్చిన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నలిమెల భాస్కర్,కవులు అన్నవరం దేవేందర్,బుర్ర తిరుపతి, మాజీ ఓదెల సర్పంచ్ ఆకుల మహేందర్ కొలనూరు కాంగ్రెస్ ఇన్చార్జి బైరి రవి.మాజీ జెడ్పీటిసి గంట రాములు శరీర దాతకు నివాళులు అర్పించి కుటుంబానికి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు



# మెట్‌పల్లి వార్త

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ

మెట్‌పల్లి,ప్రభాతవార్త:




రాజ్యాంగ పరిరక్షణ కోసం జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని వెంకట్రావుపేట,మండలంలోని బండలింగాపూర్,రాజేశ్వరరావు పేట గ్రామాల్లో గురువారం ర్యాలీ,పాదయాత్ర నిర్వహించి,ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,వెంకట్రావుపేట ఇంచార్జి కొమిరెడ్డి లింగారెడ్డి,సేవాదల్ అధ్యక్షుడు నాయిని సురేష్, నాయకులు ఏశాల రాజశేఖర్,కడెం హైమ, డబ్బ రాజు,ఏనుగు రామానుజన్,జంగ స్వామి,గూడూరి తిరుపతి,భూమయ్య,జంగిటి రాజేందర్,అమ్ముల రాహుల్,విజయ్,రాజు,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్రదాడి పట్ల నిరసన

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిలో అసువులు బాసిన భారత పౌరులకు మెటుపల్లి ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద నివాళులు



అర్పించి, ఉగ్రవాదుల చర్య పట్ల నిరసన వ్యక్తం చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశాన్ని నేరుగా ఎదుర్కొనే దమ్ము ధైర్యం పాకిస్తాన్ దేశానికి లేక, అమాయక ప్రజలపై దొంగ చాటుగా పిరికిపంద చర్యగా, లష్కరితోయిబాలాంటి ఉగ్రవాద సంస్థల్ని ఉసిగొలుపుతూ భారత పౌరులను హతమార్చడాన్ని తీవ్రంగా ఖండించారు.ఈకార్యక్రమంలో ఇంజినీర్ అసోసియేషన్ సభ్యులు శశి కుమార్,గౌతమ్,శ్యాం సుందర్,సాయి కిరణ్,శివ చరణ్,సంకీర్త్ గౌడ్,మసూద్,ఇర్ఫాన్,పవన్,వంశీ,రోహన్, రెహమాన్,ప్రసన్న,ప్రణీత్, సుమంత్,తదితరులు పాల్గొన్నారు.

**మండలంలో..**

ఉగ్రదాడిని ఖండిస్తూ యువకుల నిరసన. జమ్మూకాశ్మీర్ లోని పహల్గం లో ఉగ్రదాడిని ఖండిస్తూ మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో గురువారం గ్రామస్తులు అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతూ..మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వత్తులతో సంతాపం తెలిపారు.కాశ్మీరులో ఉగ్రవాదులు చొరబడి పర్యాటకులను చంపడం ప్రతిఒక్కరిని కలచివేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త:

13వ డివిజన్ విఠల్ నగర్‌లో రాణి రుద్రమదేవి ఉచిత నైపుణ్య శిక్షణ కేంద్రంలో 10వ తరగతి పూర్తి చేసుకొని పాలిసెట్ ప్రిపేర్ అయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు కటుకు ప్రవీణ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శిక్షణ నిర్వహులు కటుకు ప్రవీణ్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇదే శిక్షణ కేంద్రం ద్వారా విద్యార్థులకు ఉచిత కెరియర్ గైడెన్సీ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ అధ్యాపకులు రేష్మ, అధ్యాపకులు పోగుల రమేష్, సంతోష్, మహేందర్, సుశాంత్ తదితరులున్నారు.

# వరి ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

యాసంగి పంట కొనుగోలు లో వేగం పెంచాలని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన వరి ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతముగా జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. మన జిల్లాలో ఇప్పటి వరకు 246 కొనుగోలు కేంద్రాలకు గాను 244 కేంద్రాల ప్రారంభం చేసి 224 కొనుగోలు కేంద్రాల నుంచి 28వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు.సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసిల్దార్ లు సిరిసిల్లలో అపెరల్ పార్క్ లో మరియు ఇతర చోట్ల అవసరమైన ఇంటర్మీడియట్ గోదాములను గుర్తించి ధాన్యం తరలింపు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ట్యాగ్ చేసిన రైస్ మిల్లర్లకు సామర్థ్యం ప్రకారం ధాన్యం అలాట్మెంట్ చేయాలని అన్నారు. జిల్లాలో రానున్న 10 రోజుల్లో వర్షాలు లేవనీ వాతావరణ శాఖ వెల్లడించినందున రైతులు ఆందోళన చెందవద్దని, అన్ని సెంటర్లలో టార్పాలిన్ కవర్లు, అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు



కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. మిల్లు అలాట్మెంట్ కాని కోనుగోలు కేంద్రాలకు సమీపంలో గల అపెరల్ పార్క్ లో ఇంటర్మీడియట్ గోదాము నందు ధాన్యం భద్రత కోసం బుక్ చేయాలని అన్నారు. రైస్ మిల్లుల సమస్య కారణంగా ఎక్కడా ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడానికి వీలు లేదని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డి.ఎం.పౌర సరఫరాల శాఖ రజిత, అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్, ఏ.పి.ఎం, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత సమస్యలు వుంటే ఉన్నతాధికారులకు తెలుపాలి

**పోలీస్ అధికారుల,సిబ్బంది సంక్షేమం కోసం పోలీస్ శాఖ కట్టుబడి ఉంది**

**రాష్ట్రంలో మొదటి సారిగా సిరిసిల్ల జిల్లాలో పోలీస్ అధికారులకు,సిబ్బందికి మానసిక ఆరోగ్య అవగాహన సదస్సు**

**జిల్లా ఎస్పీ బి గితే మహేష్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త





పోలీస్ అధికారులకు సిబ్బందికి వ్యక్తిగత శాఖ పరమైన సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ బి గితే మహేష్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులు సిబ్బందికి గురువారం మానసిక ఆరోగ్య అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్ , ఆర్మూడ్ పోలీస్ సిబ్బంది పాత్ర కీలకమని అట్టి సిబ్బంది సంక్షేమానికి తెలంగాణ పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. సిబ్బంది అధికారుల మానసిక స్థితి ,మానసిక ఆరోగ్యం కాపాడటం అనేది తక్షణ అవశ్యకతగా గుర్తించి రాష్ట్ర డిజిపి జితేందర్ ఆదేశాలమేరకు జిల్లా పోలిస్ అధికారులకు,సిబ్బందికి మానసిక ఆ అగహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పోలీస్ సిబ్బందికి శాఖపరమైన, వ్యక్తిగత సమస్య వుంటే ఉన్నతాధికారుల దృష్టి కి తీసుకరవలని ఆయా సమస్యల పరిష్కరనికి కృషి చేయడం జరుగుతుందన్నారు.వ్యక్తిగత సమస్యలకు గురై ఒంటరిగా ఉన్నామనే భావన నుండి బయటకు రావాలని మీ భద్రత,ఆరోగ్యం మాకు ముఖ్యమైనవి అని సిబ్బందికి భరోసా కల్పించారు.ప్రతి ఒక్కరు మానసిక పరిపక్వత కలిగి ఉండాలని ఆయా పోలీస్ స్టేషన్ అధికారులు ప్రతి నెల సిబ్బందితో సవేశాలు నిర్వహించి వారి సమస్యలు, ఇబ్బందులు అడిగి తెలుసుకోవలన్నారు.తాత్కాలిక ఆనందాల కోసం ప్రాణాలను,కుటుంబ సభ్యులను ప్రమాదంలో పెట్టవద్దని అధికారులు, సిబ్బంది విరామ సమయంలో కుటుంబలతో గడపాలని తెలిపారు.మహిళ సిబ్బందికి సంక్షేమం కోసం అన్ని రకాల చర్యలు చేపట్టడం జరుగుతుందని,మహిళ సిబ్బందికి అన్ని రకాల అండగా ఉంటామని ఎస్పి తెలిపారు.జిల్లా పోలీస్ శాఖ జిల్లా సిబ్బంది సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు (అధికారులకు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు ఉచిత ఆరోగ్య శిబిరాలు,యోగ తరగతులు, క్రీడలు...చేపడుతు సిబ్బందిలో నూతనోత్సాహం నింపడం జరుగుతుందన్నారు.నిత్యం యోగ, వ్యాయామం లాంటివి అలవాటు చేసుకోవడం ద్వారా మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటూ ఎలాంటి కఠిన పరిస్థితులనైనా ఎదురుకోవచ్చని అధికారులకి,సిబ్బంది సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,ఆత్మహత్యలు నివారణ సంస్థ చైర్మన్ డాక్టర్ అశోక్, సభ్యులు రామకృష్ణ ,సైకాలజిస్ట్ లు శైలజ,రామోజిరావు, బోడా అరుణ,సి.ఐ మొగిలి, మధుకర్, ఆర్.ఐ లు రమేష్, మధుకర్, యాదగిరి, ఎస్.ఐ లు రమాకాంత్, రామ్మోహన్, ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్, ఆర్.ఎస్.ఐ లు శ్రవణ్, సాయి కిరణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# కలెక్టరేట్ ఎదుట వన్ పల్లి రైతుల ధర్నా

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ౄరాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం ఎదుట గురువారం రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ కలెక్టరేట్ ఎదుట రోడ్డుపై వీర్నపల్లి మండలం వన్ పల్లి గ్రామ రైతులు రోడ్డుపై బైఠాయించి రైతులు రాస్తారోక ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 20 రోజుల క్రితం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఇప్పటివరకు ధాన్యం తూకం చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతే రాజు అని ప్రభుత్వం ప్రచారమే తప్ప సమస్యలు పరిష్కరించడం లేదని అన్నారు. రైతు ఆరుగాలం పండించిన పంటను ప్రభుత్వం ఎప్పటి వరకు కొనుగోలు చేస్తే లేదని కలెక్టర్ కు సమస్య తెలపడానికి వస్తే కలెక్టరేట్ ఎదుట పోలీసులతో ప్రహారక ఏర్పరిచి లోపలికి వెళ్లడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే మా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయముకు కొంతమంది రైతులను సమస్యలు తెలుసుకోవడానికి తీసుకెళ్లారు. ఈ రాస్తారోకో ధర్నా లో వన్ పల్లి రైతులు గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# సిరిసిల్ల వార్త

## ఉపాధి హామీ కూలీలతో కలసి జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

వీర్నపల్లి ప్రభాత వార్త :



ఉపాధి పని చేస్తున్న కూలీలతో కలసి జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం నిర్వహించిన కార్యదర్శి వెన్నెల,రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం బాబాయి చెరువు తండా గ్రామంలో గురువారం రోజు జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవన్ని నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి వెన్నెల,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్, ఏ ఎం సి డైరెక్టర్ భూక్య మదన్ లాల్,ఫీల్డ్ అస్టెంట్ అజ్మీరా రాజులతో కలసి నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా కార్యదర్శి వెన్నెల జాతీయ మహాత్మ గాంధీ ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు తర్వాత కార్యదర్శి కూలీలతో మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, త్రాగునీరు సరఫరా, రహదారుల ఏర్పాటు విద్యుత్, విద్యా ఆరోగ్య సామజిక కార్యక్రమలు, హరితహారం, ప్రజలకు మోలిక సదుపాయల కల్పన, గ్రామ సభల ద్వారా పనుల ఉపాధి పనుల నిర్వహణ తదితర అంశాల గురించి ఉపాధి కూలీలకు వివరించారు కార్యక్రమంలో భూక్య మదన్ ఉపాధి కూలీలు మహిళలు ఉన్నారు

## ఛలో వరంగల్ రండి కదలి రండి!బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ వరంగల్ సభకు

వీర్నపల్లి ప్రభాత వార్త :




బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ భారీ రజతోత్సవ బహిరంగ సభకు రైతులు మహిళలు బి ఆర్ ఎస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు మండలం నుండి తరలి రావాలని వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామ మాజీ సర్పంచ్ కట్కూరి రాజు పిలుపునిచ్చారు ఈ సందర్బంగా కట్కూరి రాజు మాట్లాడుతూ ఈ నేల 27 తేది ఆదివారం రోజు ఛలో వరంగల్ భారీ బహిరంగ సభ కు మండలం నుండి ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో తరలి రావాలని అన్నారు

## 27 న ఛలో వరంగల్

వీర్నపల్లి ప్రభాత వార్త:

మండలంలోని ఎర్రగడ్డ తండా,రంగంపేట గ్రామాలలో గురువారం రోజు భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకొన్నా సందర్బంగా ఈ నేల 27 వ తేది ఆదివారం ఛలో వరంగల్ బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పాల్గొనే రజతొత్సవ సభకు మండలం నుండి బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు రైతులు, మహిళలు,వేలాదిగా తరలి వెల్లి బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను విజయవంతం చేయాలనీ జన సమీకరణ భాగంగా కార్యకర్తలు నాయకులకు అందరికీ చెప్పడం జరిగింది ఈ సమావేశంలో బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు గుగులోత్ శ్రీరామ్ నాయక్, సీనియర్ నాయకులు ఎండీ రఫీ,మాజీ సర్పంచ్ భూక్య జగ్మాల్ గ్రామ శాఖ అధ్యక్షులు బొజ్జ కనకరాజు, బానోత్ రాజు,పంబాల హన్మండ్లు,యూత్ ఉపాధ్యక్షులు పొన్నం దేవరాజు,భరత్, బనోత్ శ్రీను, మాలోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు



# భూ భారతి చట్టంతో సాదా బైనామాల పరిష్కారం

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు**

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలోని లక్ష్మీ శ్రీ ప్రసన్న ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, జిల్లా అదనపు కలెక్టర్ డి వేణు పాల్గొన్నారుభూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా సాదా బైనామా దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ తెల్ల కాగితాల పై కొనుగోలు చేసిన సాధా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హై కోర్టు స్టే విధించిందని, 9 లక్షల 24 వేల పెండింగ్ సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డిఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు చిన్న సన్న కారు రైతులు 2014 కంటే ముందు



కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు మాత్రమే సాధా బైనామా పట్టా లభిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్ళలో సాధా బైనామా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతు లకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందు బాటులో ఉంటుందని అన్నారు.



భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అం దించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు అదేవిధంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు.భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. పెద్దపెల్లి నియోజకవర్గం లో రైతులు పండించిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల ,ఆసిఫాబాద్ ,సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య , తహసిల్దార్ సునీత, సింగిల్ విండో చైర్మన్ ఆల సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్సాగర్ రెడ్డి ఆకుల మహేందర్ చీకట్ల మొండయ్య తో పాటు స్థానిక నాయకులు వివిధ గ్రామాల సీనియర్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# వర్షపు నీటి సంరక్షణకు ప్రణాళిక రూపొందించాలి

**అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి**

కరీంనగర్,ప్రభాతవార్త:



రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి వర్షపు నీటి చుక్కనూ ఒడిసిపట్టేందుకు ప్రణాళిక రూపొందించాలని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం వర్షపు నీటి సేకరణ, సంరక్షణ చర్యలపై మున్సిపల్, ఇరిగేషన్ తదితర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో ప్రతి నీటి చుక్కను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోతున్న తరుణంలో రాబోయే వర్షా కాలంలో వర్షపు నీటి సేకరణ, సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. అందుకు అధికారులంతా సమన్వయంతో ఒక ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. 200 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న ఇండ్లలో నీటి సంరక్షణ చర్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. వర్షపు నీరంతా నేలలోకి ఇంకేలా ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరి చేయాలన్నారు. భవనాల అనుమతుల సమయంలో ఇంకుడు గుంతల నిర్మాణ విష యాన్ని పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా చెరువులు, కుంటల్లో పేరుకుపోయిన పూడిక తొలగింపు విషయంలో సాధ్యసాధ్యాలను పరిశీలించాలని అన్నారు. కొండలు,గుట్టలు ఉన్న ప్రాంతాల్లో జాలువారే వరద నీటిని భూగర్భంలోకి ఇంకేలా కందకాల తవ్వకం వంటి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, మున్సిపల్ కమిషనర్లు, భూగర్భ జల శాఖ, నీటిపారుదల పంచాయతీరాజ్,అధికారులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**
**-ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మాదకద్రవ్యాల వినియోగం సమాజాన్ని హింస, అనారోగ్యం, నైతిక విలువల పతనం వంటి అనేక దుష్ప్రభావాల వైపు నడిపిస్తోందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమం లో బాగంగా ఈ రోజు పొలస వ్యవసాయ కళాశాలలో జిల్లా పోలీసు శాఖ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గారు ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.... సమాజం నుంచి యువత మంచిని మాత్రమే నేర్చుకోవాలని చెడు వ్యసనాలు, అలవాట్లపై, ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోకూడదని విద్యార్థి దశ నుండే మన ఆలోచనలు ఉన్నత స్థాయిలో ఉండాలని అలాంటి ఆలోచన వల్లే మనం జీవితంలో అనుకున్నా స్థాయిలో రాణించగలుగుతామని అన్నారు. ప్రస్తుత ఆధునిక సాంకేతిక యుగంలో యువత పోటీ తత్వంతో ఉండాలని నేటి యువత పైన దేశ అభివృద్ధి ఆధారపడి వుంటుంది అని అన్నారు. ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించి న సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు.జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణ నెలకొల్పేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందిని డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాలుగా మార్చడం జరుగుతుందని అన్నారు.అనంతరం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో ముద్రించిన ప్రచారం పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ సైదా నాయక్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ కార్యదర్శి మంచాల కృష్ణ, సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, కార్యక్రమ కో ఆర్డినేటర్, కళాశాల ఎన్సిసి లెఫ్టినెంట్ అధికారి, డీఅడిక్ట్ ట్రైనర్ పర్లపల్లి రాజు, సిసిఎస్ సి.ఐ శ్రీనివాస్, రూరల్ సి.ఐ కృష్ణారెడ్డి, రూరల్ ఎస్సై సదాకర్, కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి ఎల్లాగౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉగ్రదాడిని ఖండిస్తూ జర్నలిస్టుల ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ

తిమ్మాపూర్-ప్రభాత వార్త:



కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడికి తిమ్మాపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం అల్గునూర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. పెహల్గాంలో ముష్కరుల దాడనిని ప్రతినిధులు ముక్తకంఠంతో ఖండించారు. కాల్పుల్లో మృతిచెందినవారి ఆత్మశాంతి కి మౌనం పాటించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్!!క్లబ్ అధ్యక్షుడు బత్తుల రాకేశ్ మట్లాడుతూ కేంద్రం ఉగ్రవాదులను గుర్తించి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు ఇంటికి ఒక ఉద్యోగ భద్రత కల్పించాలని, వారి కుటుంబ సభ్యులకు పరిహారం పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బత్తుల రాకేష్, గౌరవాధ్యక్షుడు మునుకు లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు నాగెల్లి ఆంజనేయులు, అబ్దుల్ రహీం, టియుడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు సిరిసిల్ల అనిల్, మర్రి రవికుమార్, తిమ్మాపూర్ మండల ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి కొంపెల్లి సతీష్, జాప నాగరాజు, మాతంగి రవీందర్, బొమ్మాడి విజయ్ కుమార్, కొమ్మెర రాజిరెడ్డి, లంక స్వామి, యం. డి. రహీమ్ నాయకులు జాప రత్నాకర్ రెడ్డి, సిల్ల పరశురాములు, సింగం శ్రీను, బుర్ర కనకయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్ మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

మానకొండూర్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో జమ్ము కాశ్మీర్ ప హల్గామ్ లో ఉగ్రవాది దాడిలో



ప్రాణాలు కోల్పోయిన వాళ్ళ ఆత్మకు శాంతి చేకూరాలని గురువారం రాత్రి తూర్పు దర్వాజా చౌరస్తా నుండి గ్రామపంచాయతీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వరకు మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొతులతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మండల యువజన అధ్యక్షుడు కోండ్ర సురేష్ మాట్లాడుతూ..జమ్మూ కాశ్మీర్ పహాల్గామ్ లోని హిందువులపై దాడి చేసిన ఉగ్రవాదులకు మరణశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎం డీ ఇర్ఫాన్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అట్లా అనిల్ కుమార్, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మణికంఠ, కేశపట్నం అధ్యక్షుడు అజయ్ గ్రామ శాఖ అధ్యక్షుడు నరేష్, ముక్కెర సతీష్, వాసాలసాయి చరణ్, రుద్రారం అశోక్, ఆరెల్లి సాయి కిట్టు,వికాస్, ఆరెపెల్లి సుమన్ ,సాగర్,రాజు, రాజశేఖర్,కాంపల్లి అశోక్, కొండ్ర రాజ్ కుమార్, శ్రీకాంత్ ఆజార్ మహమూద్, అవినాష్, ఆకాష్ సునంద్ శర్మ,అరవింద్,మానకొండూర్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

# భూ భారతి చట్టంతో రైతులకు భూసమస్యలు పరిష్కారం

**-ఆధార్ తరహాలో భూకమతాలకు భూదార్ సంఖ్య కేటాయింపు..**
**-మానకొండూరులో అవగాహన సదస్సు**
**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

మానకొండూర్, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో గడువులోగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం మానకొండూర్ మండల పరిధిలోని ముంజంపల్లి గ్రామంలో ఓ ఫంక్షన్ హాల్, భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులకు ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ.. చట్టంతో కలిగే ప్రయోజనాల పై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మండలంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ధరణి చట్టంతో చిన్న సమస్య పరిష్కారం కోసమైనా సివిల్ కోర్టుల చుట్టూ తిరుగుతూ రైతులు ఇబ్బంది పడే వారన్నారు. కానీ భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థ తీసుకొచ్చారని దీంతో చాలావరకు భూ సమస్యలు తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలోనే పరిష్కారం అవుతాయని తెలిపారు. నూతన చట్టంలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని.. పేదలకు ఉచిత న్యాయ సేవలు కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మనకు ఆధార్ తరహాలో భూ కమతాలకు భూదార్ సంఖ్య కేటాయించనున్నట్లు వివరించారు. దీంతో



భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. గతంలో రికార్డులు చూసి రిజిస్ట్రేషన్లు చేసేవారని కొత్త చట్టంలో మాత్రం క్షేత్రస్థాయిలో పరిశీలించి, వివరాలు తెలుసుకున్న తరువాతనే రిజిస్ట్రేషన్లు చేస్తారని అన్నారు. భవిష్యత్తులో వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టాదారు పాసు పుస్తకాల్లో సమగ్ర వివరాలతో హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాపు) పొందుపరుస్తామని వివరించారు. ఈ చట్టం లో నివాస స్థలాలు, గ్రామ కంఠం, ఆబాది స్థలాలు, వ్యవసాయేతర భూముల వివరాలను కూడా పొందుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా మోసపూరితంగా ప్రభుత్వ భూములు, దేవాదాయ శాఖ, ఆబాది భూములు, అసైన్డ్ భూములు పొందితే విచారించి వాటిని రద్దు చేసే అధికారం అధికారులకు ఉంటుందని స్పష్టం చేశారు. తమ భూ సమస్యలు పరిష్కరించాలని అప్పీలు చేసుకున్న రైతులకు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తమ భూములపై పూర్తి హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. భారతి చట్టం ప్రవేశం పెట్టడానికి ముందు క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కరించేందుకు తహసిల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్ కు అధికారాలు ఇచ్చారన్నారు. దీంతో గతంలో కలెక్టర్ వద్ద పెండింగ్ లో దరఖాస్తుల సంఖ్య 11వేల నుంచి రెండు వేలకు తగ్గిందన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ.. ధరణి పోర్టల్ కారణంగా భూ సమస్యలు పెరిగిపోయాయని అన్నారు. అప్పుడు కేవలం భూ సమస్యలను పరిష్కరించే అధికారం కలెక్టర్ కి ఉండేదని.. నూతన చట్టంతో కిందిస్థాయి అధికారులకు కూడా అధికారాలు ఇచ్చారని తెలిపారు. ఏవైనా భూసమస్యలు ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని రైతులకు సూచించారు. సాధ్యమైనంత త్వరగా దరఖాస్తులను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆర్డీవో మాట్లాడుతూ సాదా బైనామా పెండింగ్ దరఖాస్తులపై కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని.. ప్రస్తుత ఈ కొత్త చట్టంలో పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతుల నుంచి సలహాలు సూచనలు స్వీకరించారు. అంతకుముందు కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి సంతాపంగా మోనం పాటించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో వరలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీంద్ర చారి, మార్కెట్ చైర్మన్ ఓదెలు, తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, వివిధ గ్రామాల రైతులు,

# పుస్తకాలను పంపిణీ చేసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:




కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఒలంపియాడ్ ఫౌండేషన్ కోచింగ్‌లో భాగంగా రామడుగు మండలం వెదిరలోని అల్ఫోర్స్ హై స్కూల్ ని సందర్శించి ప్రభుత్వ పాఠశాల 8వ, 9వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పుస్తకాలను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, వినేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పంపిణీ చేశారు. విద్యార్థులకు 21 రోజులపాటు ఉచిత భోజన వసతితో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే చక్కటి ప్రణాళికలతో కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మొదటి దశలో 350 మంది విద్యార్థులో 80 మంది విద్యార్థులు ఎంపికైనరని ఆ ఎంపికైన వారికి రెండో దశలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం వ్యాయామం, యోగా సాయంత్రం డ్యాన్స్ తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. విద్యార్థులకు సేవనందించే అవకాశం కల్పించిన కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారదర్శకత, జవాబుదారి తనంతో భూ భారతి చట్టం

**- రైతులు భూభారతి చట్టంపై అవగాహన ఏర్పర్చుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

ముత్తారం, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన



ఆర్ఓఆర్ భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం రైతులకు మేలు జరుగుతుందని, ఈ చట్టాన్ని పారదర్శకత, జవాబు దారి తనంతో పని చేసేలా రూపొందించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం ముత్తారం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్వహించి భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర రపభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. భూ



భారతి చట్టం ద్వారా పక్కాగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకార అధికారులు అందించిన ఆర్డర్లపై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పిలు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహశీల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్‌గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని అన్నారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్‌లో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. తహశీల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు ఆపిల్ వ్యవస్థను వెసులు బాటు కల్పించినట్లు తెలిపారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్, తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, రైతులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## కరీంనగర్ వార్త

# కాకతీయ స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



నగరంలోని 11వ డివిజన్ కట్ట రాంపూర్ లోనికాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో గురువారం ప్రీ ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు విద్యాభ్యాసాన్ని పూర్తిచేసి మధురానుభూతిని పొందే సంబరాన్ని గ్రాడ్యుయేషన్ డే గా పాఠశాలలో నిర్వహించడం జరిగిందనీ పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమమునకు చిన్నారుల తల్లిదండ్రులు వచ్చి, గ్రాడ్యుయేషన్ డ్రెస్ లలో సర్టిఫికెట్ తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పాఠశాలలో కూడా ప్రతి ప్రోగ్రాంను సెలబ్రేట్ చేసుకుంటూ తక్కువ ఫీజులకే అత్యున్నత విద్యను అందిస్తున్నామని వివరించారు. అలాగే పాఠశాలలో ఏ కార్యక్రమం నిర్వహించిన అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు హాజరవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం కూడా విద్యార్థుల తల్లిదండ్రుల సహాయ సహకారాలు, ఆశీర్వాదాలు మాపై ఇలాగే ఉండాలని కోరుకుంటున్నామనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అర్చన, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బిల్లింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**జిల్లా సిపిఐ ప్రధాన కార్యదర్శి మర్రి వెంకటస్వామి**

శంకరపట్నం, ప్రభాతవార్త:




ప్రభుత్వం బిల్లింగ్ వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని శంకరపట్నం మండలం సిపిఐ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరి సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి అన్నారు. ఈ కార్యక్రమం సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి హాజరై కరీంనగర్ జిల్లా బిల్లింగ్ కార్మికుల వారి సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్న సందర్భంగా మండల సిపిఐ కార్యదర్శి పిట్టల సమ్మయ్యను శాలువాలతో సన్మానించారు. అనంతరం మాట్లాడారు బిల్డింగ్ కార్మికులకు ప్రభుత్వము అర్హులను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని కోరారు. వరి కొనుగోలు కేంద్రంలో రైతులను ప్రభుత్వం రెండు కిలోల తరుగు పేరుతో మోసం చేస్తుందని వెంటనే తరుగు లేకుండా రైతులకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మార్చిలో జరిగిన రాష్ట్ర మహాసభలకు కరీంనగర్ జిల్లా బిల్లింగ్ కార్మికును శ్రేయస్ కోసం పనిచేస్తున్న నాయకునిగా గుర్తించి పిట్టల సమ్మయ్యకు బిల్లింగ్ కార్మిక ఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కన్నం సదానందం నాయకులు బొజ్జ సదానందం, గోదారి లక్ష్మణ్ ఎండి కాజా పాషా, యండి షకీల్, ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు

# ఉగ్రవాదాన్ని అంతం చేస్తాం.. హిందూ సమాజం కదలిరండి

## జమ్మికుంటలో కొవ్వత్తులతో భారీ ర్యాలీ.. హరికృష్ణమాచార్యులు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

ప్రపంచ దేశాలలో ఉన్న సభ్యసమాజం సిగ్గుపడేలా మానవత్వం లేని ఉగ్రముకలు జమ్ము కాశ్మీర్‌లోని పహాల్గంలో ఐడింటి కార్డులు (గుర్తింపు కార్డులు) అడుగుతూ హిందువులను ఒక పక్కనపెట్టి, ముస్లింలను అక్కడి నుండి పంపి విచక్షణ రహితంగా కాల్చి చంపడం ప్రజాస్వామ్యానికి హిందూ సమాజానికి మాయని మచ్చ అని పొరుగున ఉన్న పాకిస్తాన్ దేశం తీవ్రవాదాన్ని ప్రోత్సాహిస్తూ, భారతదేశంపై తన అక్కాసును వెల్లదీసుకుంటుందని, పాకిస్తాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాదాన్ని అంతం చేస్తాం... మన దేశంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ సొదరులం అందరం కలిసి మెలిసి జీవిస్తున్నామని, ఎవరి మతాలైన, ఎవరి కులాలైన వారి ఇంటి గడప వరకే పరిమతం చేసుకుని, భారతీయులమన్న భావనతో జీవిస్తున్నామని, అలాంటిది ఆయుధాలు ధరించిన ఆ నలుగురు ఉగ్రవాదులు కల్మాను చదివించి, చదివిన వారిని వదిలేసి, చదవని వారిని కాల్చి చంపడం ఏ దేశ రాజ్యాంగంలో లిఖించబడి ఉందని హరికృష్ణమాచార్యులు ప్రశ్నించారు. బిజెపి నేతలు ఎర్రబెల్లి సంపత్‌రావు, కొండ్ల పాపయ్య, ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, కొలకాని రాజు, కంకణాల రమాదేవిలు మాట్లాడుతూ కాశ్మీర్‌లో ఉగ్రవాదలు సృష్టించిన నరమేదాన్ని తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు వారి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. మతోన్మాద ఉగ్రవాదులను ఎక్కడున్న గుర్తించి, వారిని



భూస్థాపితం చేయాలని అప్పుడే మృతి చెందిన ప్రజల ఆత్మ శాంతి చేకూరుతుందని కొవత్తులతో ప్రతిజ్ఞ చేసారు. ఈ కొవత్తుల ర్యాలీలో పాకిస్తాన్ జాతీయ పతాకాన్ని హిందూ సమాజం కాల్చి వేసింది. పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, పలు గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో పలు ఆలయాల పూజరులు వేణుగోపాలా చార్యులు, వెంకటేశ్వర చార్యులు, కాపర్తి శర్మతో పాటు ప్రతాపరెడ్డి గురుస్వామి, డాక్టర్ రాజేశ్వరయ్య, డాక్టర్ సుధాకర్, డాక్టర్ రాము, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాణి, డాక్టర్ వాణి, డాక్టర్ ముషం సురేష్, అయిత విజయ్‌కుమార్, బచ్చు శివకుమార్, శీలం జయప్రకాష్, అయిత యుగేందర్, అయిత మోహన్, కొండ్ల నగేష్, మంచాల రాంబాబు, శ్రీనివాసు, అశోక్ గురుస్వామి, శ్రీనివాస్ స్వామి, వెంకట్‌రెడ్డి, సురేందర్‌రెడ్డిలతో పాటు వ్యాపార, వాణిజ్య వర్గాలు, వైద్యులు, పలు కులసంఘాలు, ఎబివిపి విద్యార్థులు, బిజెపి నాయకులు పలు రాజకీయ పార్టీల నేతలు ఆశేశంగా తరలివచ్చి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నేతలకు లేదు

## బిఆర్ఎస్ నేతల ఆగ్రహం.. న్యాయస్థానంలో న్యాయం గెలిచింది..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

హుజురాబాద్ శాసనసభ్యుడు, హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఈటల రాజేందర్ లాంటి బలమైన వ్యక్తిని ఓడించిన ఘన చరిత్ర ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి ఉందని, వార్డు మెంబర్ స్థాయిగానీ కాంగ్రెస్ పార్టీ నేతలు కౌశిక్‌రెడ్డిని విమర్శించడం వారి అజ్ఞానానికి నిదర్శనమని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పోల్నేని సత్యనారయణ రావు, తక్కల్లపల్లి సత్యనారయణరావులు గురువారం హుజురాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేతలపై విరుచుకుపడ్డారు. నియోజకవర్గంలోని కమలాపూర్ మండలం గూండెడు గ్రామ ప్రజలు క్వారీ యజమాని మనోజ్‌రెడ్డి అరచకాలపై అక్కడ జరుగుతున్న ప్రకృతి భీభత్సంపై పంటలు నాశనం కావడం, శబ్ద కాలుష్యం, పశువులకు, మనుషులకు ఆరోగ్యంనకు ముప్పు వాటిల్లడంతో మనోజ్‌రెడ్డిని గ్రామస్తులు ప్రశ్నించగా, ఆయన దురుసు ప్రవర్తనపై ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో, క్వారా యజమాని మనోజ్‌రెడ్డిని ప్రజల పట్ల ప్రవర్తన మార్చుకోవాలని, గ్రామంలోని దేవలయాలకు ఇస్తానన్న విరాళం సొమ్ము ఇవ్వాలని కౌశిక్‌రెడ్డి అనడంతో, ఎమ్మెల్యే కౌశిక్‌పై క్వారీ యజమాని మనోజ్‌రెడ్డి అసభ్యంగా మాట్లాడడంతో



ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎమ్మెల్యేపై అనుచితంగా ప్రవర్తించిన మనోజ్‌రెడ్డిపై గ్రామస్తులు పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టడం జరిగిందని విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నేతలు వెల్లడించారు. హుజురాబాద్ కాంగ్రెస్ నేతల ప్రోత్బలంతో మనోజ్‌రెడ్డి భార్య పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టడం జరిగిందని, ఆ అక్రమ కేసుపై కోర్టు కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేయరాదని ఉత్తర్వులు జారీ చేసినట్లు బిఆర్ఎస్ నేతలు తెలిపారు. న్యాయస్థానంలో న్యాయం గెలిచిందని వారు అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని ఎదుర్కొనే ధైర్యంలేక కాంగ్రెస్ పార్టీ నేతలు తప్పుడు కూతలు కూస్తున్నారని, కావాలనే దురుద్దేశంతో అసత్య అరోపణలు చేస్తున్నారని, దొంగ కేసులు పెడుతూ, కుట్రతో కౌశిక్‌రెడ్డిపై నేర ముద్ర వేయాలని కాంగ్రెస్ నేతలు చూడడం సిగ్గుచేటని రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్‌లు తీవ్రంగా దుయ్యబట్టారు. కౌశిక్‌రెడ్డి తాటాకు చప్పుళ్లకు భయపడే వాడు కాదని, తాతల, తండ్రుల పేర్లు చెప్పుకుని వచ్చిన నాయకుడు కాదని, ప్రజల్లో నుండి వచ్చిన నాయకుడని వారు అన్నారు. ప్రజల కోసం, హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల కోసం శక్తివంచన లేకుండా పనిచేసే నాయకుడు పాడి కౌశిక్‌రెడ్డి అని కాంగ్రెస్ నేతలు గుండెలపై చేతులు వేసుకుని ఆలోచనలు చేయాలన్నారు.

## రాజ్యాంగ విలువలను బిజెపి కాలరాస్తుంది.. ఒడితల ప్రణవ్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

భారతదేశంలో మతాన్ని అడ్డుపెట్టుకుని, గత 10 సంవత్సరాలుగా దేశంలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ, రాజ్యాంగ విలువలను కాలరాస్తుందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ తీవ్రంగా దుయ్యబట్టారు. గురువారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట 13, 14 వార్డులలో ప్రజలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఆశేశంగా తరలివచ్చిన జనంతో ప్రణవ్ జై బాపు.. జై భీమ్.. జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని అబాది జమ్మికుంటలో వీది వీదిన నిర్వహించారు. ఈ సందర్భంగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి ప్రణవ్ మాట్లాడుతూ దేశానికి రాజ్యాంగం ఆ దేశ ప్రజాస్వామ్యనికి పునాది లాంటిదని, అలాంటి పవిత్రమైన రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం అడుగడుగున అవమాన పరుస్తూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారని, వెంటనే కేంద్ర హోంమంత్రి అమిత్‌షా భారతజాతికి క్షమాపణలు చెప్పి, తన పదవికి రాజీనామా చేయాలని ప్రణవ్ డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సి రిజర్వేషన్ తీర్మాణం చేసినట్లు బిజెపి పాలిస్తున్న రాష్ట్రాలలో ఎస్సిల రిజర్వేషన్ చేయాలని ప్రణవ్ డిమాండ్ చేసారు. ముందుగా ఆబాది జమ్మికుంటకు వచ్చిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌కు కొలాట బృందం ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, దేశిని కోటి, దొడ్డె సదానందం, ఎగిత అశోక్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.




# హుజూరాబాద్ వార్త



## కాంగ్రెస్ పార్టీని అందరి సహాకారంతో బలోపేతం చేస్తా.. తోట స్వప్న

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట మండలంలో అన్ని వర్గాల మహిళలను కలుపుకుని ముందుకు సాగి, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి పూర్వ వైభవాన్ని తీసుకువస్తానని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా గురువారం నియామక పత్రాన్ని ఒడితల ప్రణవ్ చేతుల మీదుగా అందుకున్న తోట స్వప్న అన్నారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న పంపించిన నియామక పత్రాన్ని హుజురాబాద్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చేతుల మీదుగా స్వప్నకు అందజేసారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకంతో మండల అధ్యక్షురాలిగా నియమించినందుకు గర్వకారణంగా ఉందని, ఒడితల ప్రణవ్‌తో కలిసి పార్టీని శక్తివంచన లేకుండా అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని ముందుకు సాగుతానన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ ప్రతిష్టను పెంచుతానని తోట స్వప్న అన్నారు. మండల అధ్యక్షురాలిగా తన నియామకానికి కృషి చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారయణ, ఒడితల ప్రణవ్‌లకు స్వప్న కృతజ్ఞతలు తెలిపారు.

## అరగంటలో సెల్ ఫోన్ దొంగతనం ఛేదన చేసిన కమలాపూర్ పోలీసులు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ పోలీసులు, ఉప్పల్ గ్రామస్తుల సహకారంతో ఉప్పల్ గ్రామంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల సాయంతో ఒక అద్భుతమైన విజయాన్ని సాధించారు. ఉప్పల్ గ్రామంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల సహాయంతో కమలాపూర్ గ్రామానికి చెందిన శనిగరపు భాస్కర్ యొక్క రూ. 20,000 విలువైన సెల్ ఫోన్ దొంగతనాన్ని కేవలం అరగంట వ్యవధిలోనే ఛేదించి బాధితుడికి ఫోన్ అప్పగించడం జరిగింది. ఈ ఘనత కమలాపూర్ పోలీసుల సమర్థత, అంకిత భావానికి సాక్షాత్కారం. ఇన్స్పెక్టర్ ఈ. హరికృష్ణ నాయకత్వంలోని పోలీస్ బృందం చేసిన కృషిని, గ్రామసుల సహకారాన్ని మెచ్చుకోదగ్గది. కమలాపూర్ పోలీసులకు మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

## భూ భారతి చట్టం పెండింగ్ లో ఉన్న భూమి సమస్యలను పరిష్కరిస్తుంది

కమలాపూర్, ప్రభాత వార్త:

భూ భారతి చట్టంతో పెండింగ్ లో ఉన్న భూమి సమస్యలను పరిష్కరిస్తుందని హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య తెలిపారు. గురువారం హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటి హాల్ లో భూ భారతి కొత్త చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య హాజరై మాట్లాడుతూ కొత్త భూ భారతి చట్టం ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న భూమి సమస్యలను పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. ఈ చట్టం రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల సమస్యలు, అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ల భూమి సమస్యలు భూభారతితో తీరుతాయని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ భూమి సమస్యలను కలెక్టర్, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కొత్త చట్టంతో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యలు తొలగిపోతాయని, భూభారతి చట్టాలు రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముందుగా కలెక్టర్ ప్రావిణ్య ఇందిరమ్మ ఇండ్ల పైలెట్ ప్రాజెక్టు గ్రామం దేశరాజ్ పల్లి లో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించడంతో పాటు లబ్ధిదారుల నుండి పలు విషయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివో రమేష్, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, సింగిల్ విండో చైర్మన్ పేరాల సంపత్ రావు, ఎమ్మార్వో సురేష్, ఎంపీడీవో బాబు, వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, కృష్ణమూర్తి, శ్రీధర్, పలువురు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త:



మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ ఇంక్లయిన్ యూనియన్ నాయకులు అన్నబోయిన శంకర్ అధ్యక్షతన గురువారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని కార్మిక వర్గానికి రక్షణ కవచం లాంటి 29 కార్మిక చట్టాలను గుత్తా పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి శ్రామిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మే 20న దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ పరిశ్రమలతోపాటు మొత్తం కార్మిక వర్గం సమ్మెలో పాల్గొనాలని అన్ని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయన్నారు. ఈ సమ్మెలో పెద్ద ఎత్తున సింగరేణి కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, పుప్పాల శ్రీనివాస రావు, వంగల రామన్న, పెండెం సమ్మయ్య, తాళ్ల శ్రీనివాస్, బి.బీమా నాయక్, జనార్దన్ రెడ్డి, బొంకూరి సురేష్, చందు, సాయి ప్రకాష్, మల్కా కార్తీక్, కొమురయ్య, సంపత్, సందీప్, రాకేష్, భరత్, సాయి కిరణ్, ఈశ్వర్ తదితరులున్నారు.

# న్యాయవాదుల నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త:

కాశ్మీర్‌లోని పహల్గాం లోయలో ఉగ్రమూకల ఊచకోతను నిరసిస్తూ గోదావరిఖని బార్ అసోసియేషన్ పిలుపు మేరకు గురువారం న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ మేరకు 3 మున్సిఫ్ కోర్టులతో పాటు, సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్, అదనపు జిల్లా న్యాయస్థానంలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మున్సిఫ్ కోర్ట్ కాంప్లెక్స్ నుంచి స్థానిక ప్రధాన చౌరస్తా వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్ లోయలో దేశంలో అశాంతిని నెలకొల్పేందుకు కొన్ని దుష్ట శక్తుల పన్నాగాలను దేశ ప్రజలంతా తిప్పికొట్టాలన్నారు. ఉగ్రవాద దాడుల్లో మృతిచెందిన 27 మంది అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్,ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్ కుమార్ లతో పాటు నాయకులు ఎండి.ఉమర్, ముచ్చకుర్తి కుమార్, ఎరుకల ప్రదీప్ కుమార్, రాగం శ్రీధర్, పులిపాక రాజ్ కుమార్, సబా తబస్సుం, పంగ శంకర్,



సీనియర్, జూనియర్ న్యాయవాదులు జాగిరి రాజయ్య, గొర్రె రమేష్, మేడ చక్రపాణి, చందాల శైలజ ,అరె మధు, కొనన శ్రీనివాసరావు, రంగు శ్రీనివాస్, శీతకారి చంద్రశేఖర్, రామటెంకి శ్రీనివాస్, జూపాక వెంకటేశ్వర్లు, చెలికల శ్రీనివాస్ ఉన్నారు.

# రూ.10వేల ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ 47వ డివిజన్‌కు చెందిన నిరుపేద ముస్లిం కీర్తిశేషులు అజీమ్ కుమార్తె ఆఫిఫా వివాహ ఖర్చులకు విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వాళ్ల హరీష్ రెడ్డి ఆదేశాలతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ తస్నీమ్ భాను జహీద్ పాషా చేతుల మీదుగా 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పొలాడి శ్రీనివాస్ రావు, బూరుగు వంశీకృష్ణ, రొడ్డ సంపత్, కొల్లూరి ప్రసాద్, షఫీ ఖాన్, ముస్లిం మత పెద్దలు తహసీన్, జానీ మియా, ఖాజా మయినోద్దిన్, షాకీర్ మోలానా, ఫరూక్, పర్వీన్ రహీమా తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సత్య సాయి బాబా ఆరాదన దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో స్థానిక గురువారం సంతలో కూరగాయలు విక్రయించే వ్యాపారస్తులకు, కూరగాయల కొనుగోలుకు వచ్చే ప్రజలకు మజ్జిగ పంపిణీ చేపట్టారు. వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకొని మజ్జిగ పంపిణీ చేసినట్లు బంగారి సరిత శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు అనంతుల రాజు హేమలత, మంజుల, పైడ సతీష్, సంకిస సతీష్ కుమార్, సత్యసాయి సేవా సమితి సభ్యులు అత్తులూరి సుబ్బారావు, ఇందిరా కుమారి, మల్లయ్య, లక్ష్మీ నారాయణ, కిష్టయ్య, అభిరాము, మంజుల, వజ్రమ్మ, రజిత తదితరులున్నారు.

# కాంగ్రెస్ నాయకుల స్వీట్లు పంపిణీ

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో మాజీ జాతీయ కార్యదర్శి ఉట్ల వరప్రసాద్ మెదక్ జిల్లా పిసిసి అబ్జర్వర్ గా నియమించినందుకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి జూలపల్లి మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి మానుమండ్ల సంపత్ కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.అలాగే ఉట్ల వరప్రసాద్ కు తెలంగాణ రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పోస్టును ఇవ్వాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ముమ్మడి రవి,పోరండ్ల స్వామి,ఆవుల సంతోష్,ప్రభాకర్,తేజ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన బుర్ర సోదరులు

ప్రభాతవార్త-ఎలిగేడు:



ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి ఎలిగేడు గ్రామానికి చెందిన స్వర్గీయ బుర్ర కొండయ్య గౌడ్ జ్ఞాపకార్థం వీరి కుమారులు బుర్ర జగదీశ్వర్ గౌడ్ బుర్ర వీర స్వామి గౌడ్ అంజనేయులు గౌడ్లు 33 వేల 3 వందల ముప్పై మూడు పైసలను గురువారం నర్సాపూర్ రేణుక ఎల్లమ్మ గుడి వద్ద ఎలిగేడు గౌడ సంఘం నాయకులు అడ్డగుంట శ్రీనివాస్ గౌడ్ రంగు శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లెర్ల వెంకటయ్య ఉపాధ్యక్షుడు బుర్ర సదానందములకు అందజేశారు వీరి వెంట తాటిపల్లి సతీష్ బాబు కాట అంజయ్య గౌడ్ కాట రవీందర్ గౌడ్ స్వామి అంజనేయులు గౌడ్ చందు గౌడ్ లు పాల్గొన్నారు

# పెద్దపల్లి వార్త



## సన్‌షైన్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:





మండలంలోని పెగడపల్లి గ్రామంలో ఉన్న సన్‌షైన్ స్కూల్‌లో బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ నసీర్ మాట్లాడుతూ బాలల అభివృద్ధి కోసం ఎన్నో వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నాం. అందులో భాగంగా రీటెపెన్ డే వేడుకలు, స్వాతంత్ర ,గణతంత్ర దినోత్సవం,ఫుడ్ ఫెస్టివల్, విహారయాత్ర , కృష్ణాష్టమి, బతుకమ్మ వేడుకలు, సంక్రాంతి సంబరాలు , క్రిస్మస్ డే, మ్యాథ్స్ డే అనేకమైన అభ్యాస కార్యకలాపాలు. మూడవ తరగతి చదువుతున్న దీక్షిత్ విద్యార్థి ఢిల్లీలో జరిగిన జాతీయస్థాయి యోగ పోటీలలో బంగారు పథకం సాధించారని తెలిపారు.రాబోయే విద్యా సంవత్సరం కూడా పిల్లల కోసం అనేకమైన కార్యక్రమాలు మరియు డిజిటల్ క్లాస్, డాన్స్ క్లాస్ కూడా నిర్వహించబోతున్నారని తెలిపారు.నా సేవలను పిల్లల విద్య కోసం అంకితం చేశాను,తల్లిదండ్రులు మరియు పిల్లల కోసం ఆయన ఎప్పటికీ అందుబాటులో ఉంటాను అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరెల్లి సుజాతా రమేష్, గ్రామ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పంపతి శ్రీకాంత్ , నవీన్, నిహారిక, మమత, అంజుమ్, చిత్ర, సుప్రియ, శ్రీలక్ష్మిత, మోనిక ,జెస్సీ మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో బిజెపి నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త



జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం పర్యాటక ప్రాంతంలో హిందూ పర్యాటకులను పాకిస్తాన్‌కు చెందిన తీవ్రవాదులు పాశవికంగా దాడి చేసి హతమార్చడాన్ని నిరసిస్తూ స్థానిక రమేష్ నగర్ ప్రధాన కూడలిలో బిజెపి నాయకులు గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అల్లర్లతో అట్టుడికిన కాశ్మీర్‌ని బిజెపి హయాంలో ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న చర్యల వల్ల ప్రశాంత వాతావరణం నిర్మాణం చేసి పర్యాటకులకు అనువైన ప్రదేశంగా చేస్తే అది గిట్టని పాకిస్తాన్ దొంగ చాటున ఆర్మీ దుస్తులతో వచ్చి ఏ పాపం తెలియని హిందూ పర్యాటకులను టార్గెట్ చేసి చంపాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్ సమావేశమై పాకిస్తాన్‌పై దౌత్య పరమైన అంశాలను నిలిపివేయడం, అలాగే దాడికి పాల్పడిన ఉగ్రవాదులపై చర్యలకై ఆర్మీ బలగాలతో గాలింపు చేపట్టడం, బీజేపీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత అని, ఈ ఘటనతో ఉలిక్కిపడినయావత్ హిందూ సమాజం సంఘటితంగా కావాల్సిన అవసరం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోమల్ల మహేష్, కొండపర్తి సంజీవ్, ఐత పవన్, మచ్చ విశ్వాస్, కస్తూరి భాస్కర్, బొడ్డుపల్లి రంజిత్, రాకేష్, వంశీ, ఆడేపు కార్తీక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితోనే అన్ని భూ సమస్యలకు పరిష్కారం

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




మల్యాల, ప్రభాతవార్త

రైతులు ఎన్నో రకాలుగా ఎదుర్కొంటున్న భూ సమస్యలకు పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం అమల్లోకి తీసుకు వచ్చిందని, ఇకపై అన్ని భూ సమస్యలకు భూభారతితోనే సాధ్యమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు, గురువారం మల్యాల మండలం ముత్యంపేట లోని ఓ ఫంక్షన్ హాల్ లో భూభారతి నూతన చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి ఆయన పాల్గొన్నారు, ఎన్నో సమస్యలకు కారణమైన ధరణి స్థానంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన ప్రభుత్వం నూతనంగా భూభారతి చట్టం ఏర్పాటు చేసిందన్నారు, దీనివలన వేగంగా, పారదర్శకంగా, రైతులు తమ భూమి వివరాలను తెలుసుకోవడంతోపాటు, రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్ లు వివిధ రకాల భూ సంబంధిత కార్యకలాపాలు ఎటువంటి సమస్య తలెత్తకుండా రైతులకు తమ భూమిపై పూర్తి హక్కులు పారదర్శకంగా స్పష్టం చేసేందుకు వీలు కలిగించేలా భూ భారతి ప్రవేశపెట్టడం జరిగిందన్నారు, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ, ఎన్నో రోజులుగా పరిష్కారానికి నోచుకోకుండా ఇబ్బందులు పడుతున్న రైతులకు భూభారతి ద్వారా సత్వరమే పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు, భూ హక్కుల వారసత్వం రిజిస్ట్రేషన్లు, భూమి హక్కుల రికార్డులలో తప్పుల సవరణ వంటి వంటి ఎన్నో ఈ నూతన విధానం ద్వారా వెంటనే పరిష్కారం కలుగుతుందన్నారు, అంతేకాకుండా భూభారతిపై ఎటువంటి అపోహలకు తావు లేదన్నారు, కొత్త విధానాన్ని ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పింస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు, కార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, మల్యాల తహసిల్దార్ మునిందర్, ఎంపీడీవో స్వాతి, మల్యాల తక్కలపల్లి సింగిల్ విండో చైర్మన్లు రామలింగారెడ్డి, చంద్రశేఖర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి పాల్గొన్నారు

చొప్పదండి వార్త



## బీసీ సంఘం అధ్యక్షుడిగా రాజ్ కుమార్ గౌడ్



చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామానికి చెందిన ఎగోల్లపు రాజకుమార్ గౌడ్ ను చొప్పదండి మండల తెలంగాణ రాష్ట్ర బి సి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర బి సి సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బి సి సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర బి సి సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, జాతీయ అధ్యక్షులు జజుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి జిల్లా బి సి సంఘం అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు



బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండల కేంద్రంలో పంచాయతీరాజ్ శాఖ దినోత్సవం సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్. వినోద్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. జయశీల ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి కేక్ కట్ చేసి పంచాయతీరాజ్ శాఖ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతి అధికారి ఏ. శ్రీధర్, మండల సూపరిండెంట్ జి. రవీందర్, జూనియర్ అసిస్టెంట్ జి. శ్రీనివాస్, టైపిస్ట్ వంశీ కృష్ణారెడ్డి, మండల ఆపరేటర్లు, ఈజీఎస్ సిబ్బంది, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శి లు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభ ప్రాంగణాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే రవిశంకర్



బోయినిపల్లి, ప్రభాత వార్త:

బిఆర్ఎస్ పార్టీ 27వ రజతోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్‌లో జరగనున్న బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వరంగల్ ఎల్కతుర్తిలో గురువారం చొప్పదండి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. బహిరంగ సభ ఏర్పాట్లపై కార్యకర్తలతో చర్చించారు. ఈ సందర్భంగా సుంకె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఓ చారిత్రక ఘట్టంగా మిగలాలన్నారు. ఊరు, వాడ దండులా కదిలి సభను జయప్రదం చేయాలన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ సభతో కాంగ్రెస్‌లో వెన్నులో వణుకుపుట్టాలన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన బార్ అసోసియేషన్



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

జిల్లా జడ్జిగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్. శివ కుమార్ ని బుధవారం హుజురాబాద్ బార్ అసోసియేషన్, న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ హుజురాబాద్ న్యాయ స్థానాన్ని సందర్శించాలని, హుజురాబాద్ కోర్టులో ఉన్నటువంటి వివిధ సమస్యలను పరిష్కరించాలని, జిల్లా అదనపు కోర్టును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్‌బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి ఎర్రోళ్ల రమేష్, ఉపాధ్య క్షులు నూతల శ్రీనివాస్, ఉప ప్రధాన కార్యదర్శి పిట్టల రాజేష్, లైబ్రరీ సెక్రెటరీ చౌడమల్ల భాను కిరణ్, మాజీ అధ్యక్షులు అందే వెంకటేశ్వర రావు, నల్ల భూమి రెడ్డి, న్యాయవాదులు కంకణాల అమరేందర్ రెడ్డి, వంశీ, హరిహరన్ పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి నివాళులు



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

కాశ్మీర్ లోని పహ్నాల్గంలో ఉగ్రవాదుల దాడిలో భారతీయులు మృతి చెందడం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఉగ్రవాదులు సామాన్య పౌరులపై దాడులు చేసి దేశాన్ని బెదిరించాలని చూస్తున్నారని అన్నారు. సామాన్య పౌరులపై దాడులు చేయడం పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులకు సమంజసం కాదని అన్నారు. ప్రభుత్వం అలాంటి ఉగ్రవాదుల చర్యలను దీటుగా తిప్పికొట్టి ప్రజల్లో మరింత ధైర్యాన్ని నింపాలన్నారు. వాకర్స్ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీని వాస్, వెంకట్ రెడ్డి, వాకర్స్ మాజీ అధ్యక్షుడు రమేష్, రావుల వేణు, కొలి పాక శ్రీనివాస్, ప్రతాప రమేష్, రవీందర్ గౌడ్, భూసార శంకర్, చందుపట్ల సదానందం, రమేష్, అప్సర్, జెకె ప్రభాకర్, కొమురవెల్లి విజయ్ చారి, దశరథం, రామగిరిఅంకూస్, వెంకట్రాజం, శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

## అంతక్రియలకు ఆర్థిక చేయూత



చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి పట్టణంలోనిరజక వాడలో నివాసం వుంటున్న చీకటి వెంకటి అనే ఒంటరి వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందాగా సమీప బంధువులు అంత్యక్రియల ఆర్థిక సహాయం కొరకు రామకృష్ణ సేవాసమితి ని సంప్రదించగా తాళ్లపెల్లి గంగన్న(108 అంబులెన్స్ ) స్పందించి వారి కుటుంబసభ్యులకు కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు సమక్షంలో అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించినారు ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల గంగయ్య, నిజానపురం చందు రజక సంఘం సభ్యులు నిజనాపురం శంకర్ గంగయ్య కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అనాధ ఆశ్రమానికి కూలర్ల వితరణ

రామడుగు ప్రభాతవార్త



రామడుగు మండల పరిధిలోని వెలిచాల గ్రామంలోని స్పందన యువసేన అనాధ వృద్ధాశ్రమానికి చొప్పదండి శాసనసభ్యులు మెడిపల్లి సత్యం సతీమణి రూపా దేవి జయంతి సందర్భంగా కూలర్లను వితరణగా అందజేశారు ఈ మేరకు చొప్పదండి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొండగట్టు దేవస్థానం ఉత్సవ సమితి కన్వీనర్ తిప్ప శ్రీనివాస్ రెడ్డి రామడుగు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ జాగిరపు శ్రీనివాస్ రెడ్డి లు కూలర్లను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూపా దేవి భౌతికంగా లేకపోయినా జ్ఞాపకాలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## నేడు భూ భారతి పై అవగాహన సదస్సు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం ఆవరణలో నేడు (శుక్రవారం) ఉదయం 10.30 గంటలకు తహశీల్దార్ రమేష్ బాబు ఆధ్వర్యంలో భూ భారతి (కొత్త ఆర్ఓఆర్ చట్టం - 2025) పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఎండి. ఖాదర్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ అంశాల విధానముల పై అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు. నాయబ్ తహశీల్దార్ కి ధరణి పోర్టల్ యందు పెండింగ్ దరఖాస్తులకు తిరిగి అర్జీ లు పెట్టుకోబడునని జమ్మికుంట మండల రైతులు, రైతు సంఘాలు, ఎన్జీవోలు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

# విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- మైనారిటీ గురుకుల విద్యార్థులను అభినందించిన ప్రభుత్వ విప్**

వేములవాడ, ప్రభాతవార్త.



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో విద్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో వేములవాడలోని మైనారిటీ గురుకుల పాఠశాలకు, కళాశాలకు చెందిన విద్యార్థులు హేమంత్ వొకేషనల్ ఎంఎల్టి మొదటి సంవత్సరంలో 496 మార్కులతో రాష్ట్ర మొదటి ర్యాంక్, ఆదిల్ షరీఫ్ ఎల్ఎండిటిలో 500కు గాను 483తో రాష్ట్ర రెండవ ర్యాంక్, ద్వితీయ సంవత్సరంలో 900 మార్కులకు పైగా సాధించిన 16 మంది విద్యార్థులను గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శాలువాతో సత్కరించి, అభినందిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. గత పది సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా గురుకులాల్లో డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలను పెంచడం జరిగిందని, విద్యార్థులు రానున్న రోజుల్లో తమపై చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మినారా యణ, లెక్చరర్స్, విద్యార్థుల తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

# ముష్కరుల దాడికి నిరసనగా విధులు బహిష్కరించిన న్యాయవాదులు

వేములవాడ, ప్రభాతవార్త.

జమ్మూకాశ్మీర్‌లోని పెహల్గాం ప్రాంతంలో భారత పౌరులపై ముష్కరులు చేసిన మారణకాండకు నిరసనగా వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రెండు నిమిషాలు మౌనం పాటించి, కోర్టు ప్రదాన ద్వారం ముందు నిరసన తెలిపి కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కటకం జనార్ధన్, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డిలు మాట్లాడుతూ ముష్కరుల దాఇని ఖండిస్తూ, చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దుండగులను కేంద్ర ప్రభుత్వం గుర్తించి, వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, రేగుల దేవేందర్, కేశన్నగారి గోపికృష్ణ, కిషోర్ రావు, పొత్తూరు అనిల్ కుమార్, పురుషోత్తం, పిట్టల మనోహర్, పెంట రాజు, గోగికారి శ్రీనివాస్, నక్క దివాకర్, నాగుల సంపత్ కుమార్, గొంటి శంకర్, మాదాసు దేవయ్య, పిల్లి మధు, పంపరి శంకరయ్య, రేగుల రాజ్‌కుమార్, గుజ్జె మనోహర్, బొజ్జ



మహేందర్, కనికరపు శ్రీనివాస్, బీమా మహేష్ బాబు, గుడిపల్లి మహేష్, కనపర్తి రాజశేఖర్, ఉల్లెందుల అశోక్, నాగేంద్రబాబు, హరి శంకర్, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, పావని, మమత, నాయిమా, నాసారి తదితరులున్నారు.

# నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలి

**- బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినర్సింహ రావు**

కొనరావుపేట, ప్రభాతవార్త:


వడగళ్ల వానకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినరసింహరావు డిమాండ్ చేశారు. కొనరావు పేట మండలంలోని ఎగ్లాస్‌పూర్ గ్రామంలో వడగళ్ల వానకు రైతులు వేములవాడ రాములు,



పసుల జాను, మంగళి కొండయ్యలు నష్టపోయిన పంట పొలాలను గురువారం ఆయన పరిశీలించారు. ఆయన వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సింగల్ విండో చైర్మన్లు బండ నర్సయ్య, సకినేని రాంమోహన్ రావు, మాజీ సర్పంచ్‌లు వంశీకృష్ణ రావు, కేందా గంగాధర్, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గోపుర పరశురాములు, మండల యూత్ అధ్యక్షులు శివనేజ రావు, సింగల్ విండో డైరెక్టర్ సత్యనారాయణ రావు, నాయకులు బొజ్జా మల్లేశం, యాసం రాజం, నర్సయ్య, దేవయ్య, రవి తదితరులున్నారు.

## పెన్షన్ అందే విధంగా చర్యలు తీసుకోవాలి

కొనరావుపేట, ప్రభాతవార్త:



కొనరావుపేట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో నివాసముండే నిరుపేద కుమ్మరి యాకోబు అనారోగ్యంతో బాధ పడుతుండగా, ఈ విషయాన్ని కుమ్మరి ప్రశాంత్ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి గురువారం తీసుకు వచ్చారు. దీంతో స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధికారులకు ఫోన్ ద్వారా విషయాన్ని ఆరోగ్య సమాచారాన్ని తెలియజేస్తూ యాకోబుకు పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన ఇసూచించారు. యాకోబుకు పూర్తి స్థాయి పరీక్షలు నిర్వహించేందుకు, నెల నెల మందుల కొనుగోలు చేసేందుకు డబ్బులు కూడా తానే భరిస్తానని చెప్పి తక్షణ సహాయంగా ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ నాయకులు యాకోబు ఆరోగ్యంపై తనకు సమాచారం అందించాలని, సదరం సర్టిఫికేట్ రెన్యూవల్ చేసి, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాగా బాధితుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ విప్ పరామర్శ

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన సిర్రం ప్రశాంత్ ఇటీవల మరణించగా, గురువారం ఆయన కుటుంబాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. అదేవిధంగా ఇటీవల మరణించిన మాజీ కొనరావుపేట ఫ్యాక్స్ చైర్మన్ కేతిరెడ్డి లక్ష్మారెడ్డి దిన కర్మలో పాల్గొని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, మార్కెట్ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, మాజీ సెస్ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, నాయకులు నందు గౌడ్, మాజీ ఎంపిటిసి పల్లె మంజూల రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాలుక సత్యం, గ్రామ శాఖ అధ్యక్షులు జరిగ వెంకటేష్, మార్కెట్ డైరెక్టర్ ప్రభాకర్ తదితరులున్నారు.

## నర్సింగాపూర్ గ్రామంలో సీసీ కెమెరా ఏర్పాటు

చందుర్తి ఏప్రిల్ 24 ప్రభాతవార్త:

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో క్రీడా విజ్ఞాన కళావేదిక ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు, ఇదే గ్రామానికి చెందిన పేరుక రణధీర్, జాగిరి ప్రశాంత్, వెంగళ జలేందర్ ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగా వారి మొదటి నెల జీతాల నుండి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు, స్వగ్రామం, చదువుకున్న పాఠశాలపై మమకారంతో గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చారు, గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన యువకులను అభినందించారు,

# వేములవాడ వార్త

## ధాన్యం కొనుగోలు చేయాలంటూ రోడ్డెక్కిన రైతులు

**చందుర్తిలో రాస్తారోకో ధర్నా**

చందుర్తి ఏప్రిల్ 24 ప్రభాతవార్త:





ధాన్యం కొనుగోలు చేయాలంటూ చందుర్తి మండల కేంద్రానికి చెందిన రైతులు గురువారం వేములవాడ కోరుట్ల ప్రధాన రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో ధర్నా చేపట్టారు, వరి కోతలు కోసి నెల రోజులు గడుస్తున్న నేటికీ ధాన్యం కొనుగోలు సజావుగా సాగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, లారీల కొరతను సాకుగా చూపుతూ తూకం వేసిన ధాన్యాన్ని తీసుకెళ్లడం లేదని రైతులు ఆరోపించారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేపట్టారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలతో తేమ శాతం వచ్చిన రైతుల ధాన్యం తడిసి ముద్ద అవుతుందన్నారు, ఆరుకాలం శ్రమించిన అన్నదాతకు అంతట నిరాశ నిస్పృహాలే ఎదురవుతున్నాయని అన్నారు, ఎస్సై అంజయ్య జోక్యం చేసుకొని రాస్తారోకో విరమింప చేయించారు, అనంతరం తాసిల్దార్ సిహెచ్, శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల కమలాకర్, శేఖర్, రవీందర్ రెడ్డి, మర్త గంగాధర్, సతీష్ రావు, షిరిడి మల్లేశం, రైతులు పాల్గొన్నారు.

## రెండు లక్షల సిమెంట్ విరాళం

వేములవాడ, ప్రభాతవార్త.




ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనుల కోసం అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లో భాగమైన బిర్లా ఎ1 సిమెంట్ సంస్థ 2లక్షల రూపాయల విలువైన సిమెంట్‌ను గురువారం ఆలయ ఈవో వినోద్ రెడ్డికి అందజేశారు. బిర్లా సిమెంట్ అదానీ సంస్థలో విలీనమైన తరువాత మొట్టమొదటి సారిగా తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన రాజన్న ఆలయానికి విరాళమిద్దామని అనుకొని ఇచ్చామని ఆ సంస్థ నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆలయ అర్చకులు ఉన్నారు.

## రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు

చందుర్తి ఏప్రిల్ 24 ప్రభాతవార్త:

చందుర్తి మండలంలో రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు, మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు, మండలంలో మూడపల్లి, నర్సింగాపూర్ గ్రామాలకు చెందిన వారికి ఇంటర్వ్యూ నిర్వహించారు, మూడపల్లి గ్రామంలో 126 మందికి 96 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు, నర్సింగాపూర్ 124 మందికి 98మంది ఇంటర్వ్యూ కు హాజరయ్యారు, వివిధ పథకాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి ఆ పథకానికి సంబంధించి నైపుణ్యం పై ఇంటర్వ్యూ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో ప్రదీప్, రుద్రంగి, మల్యాల యూనియన్ బ్యాంక్ అధికారులు, మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఓదెల-ప్రభాతవార్త:



యాసంగి పంటలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లో రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓదెల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రికార్డు చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లోగా రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ సెంటర్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగేప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్,జనరల్ వార్డు, వ్యాక్సిన్ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్య అధికారులకు సూచించారు ఆస్పత్రిలో అవుట్ పేషెంట్ రోగుల సంఖ్య వివరాలు, ప్రతి రోజు ఎన్ని పరీక్షలు నిర్వహిస్తున్నారు, డయాగ్నొస్టిక్ హబ్ వాహనం ఎప్పుడు వస్తుంది, రోగులకు ఫలితాలను ఎంత సమయంలో అందజేస్తున్నారు ఇటువంటి వివరాలను కలెక్టర్ ఆరా తీశారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట పీహెచ్. సి డాక్టర్ సహబజ్ ఖాన్, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మార్క సతీష్ ,రెడ్డి రజినీకాంత్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడినీ తీవ్రంగా ఖండిస్తున్నాం

**జాతీయ మానవ హక్కుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్**

రామగిరి ప్రభాతవార్త:



జమ్ము కాశ్మీర్ లో పహల్గాంలో పర్యాటకుల పై జరిగిన దాడి ఒక పిరికి పందుల చర్య గా భావిస్తున్నామని జాతీయ మానవ హక్కుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. ఈ దాడి వల్ల భారత దేశ ప్రజల బయ ఆందోళన కి గురి కావడం జరిగిందనీ,ఒక కులం, మతం వాళ్ళను మాత్రమే టార్గెట్ చేసి దాడికి పాల్పడము విచిత్రంగా ఉందన్నారు.భారత దేశము లో ప్రజలు అందరూ ఒకే కుటుంబం లా కలిసిమెలిసి ఉండి దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుతూ కలిసి ఉంటూ న్నారుకాని ముస్కర ముకలు మన దేశ లో చొర బడి ఇలా దాడులు చేయడం చాలా బాధాకరమైన విషయం అని , గత కొన్ని సంవత్స రాలనుండి ఇలాంటి సంఘటనలు జరుగుతు న్నాయని ఆరోపిం చారు. భారత దేశ ప్రజలకి ఈ దాడుల నీ చూసే ఓపిక ఇక లేదని,ఆ ముస్కర ముకలకి భారత్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తగిన గుణ పాఠం చెప్పాలన్నారు. దేశ ప్రధాని తీసుకోబోయే చర్యకు ఉగ్రవాదులకు దాడి చేయాలనే ఆలోచన రాకుండా ఉండాలని, దాడి చేయాలనే ఆలోచన వారి కలలో కూడా రాకుండా చర్య తీసుకోవాలన్నారు.అప్పుడే ఉగ్ర దాడిలో మరణించిన వారి ఆత్మలు శాంతిస్తాయనీ,వారి కుటుంబ సభ్యులకు కొంత ఓదార్పు ఉంటుందని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒడేటి చంద్ర శేఖర్ అన్నారు.ఈ కార్యక్రమం లో రామగిరి మండల అధ్యక్షుడు సందేల శ్రీనివాస్ ,మోహన్,రంగం దశరథము తది తరులు పాల్గొన్నారు.

## పారదర్శకత, జవాబుదారి తనంతో భూ భారతి చట్టం

- రైతులు భూభారతి చట్టంపై అవగాహన ఏర్పర్చుకోవాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- భూ భారతి చట్టంపై అవగాహన

ముత్తారం, ప్రభాతవార్త.





రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ఆర్ఓఆర్ భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం రైతులకు మేలు జరుగుతుందని, ఈ చట్టాన్ని పారదర్శకత, జవాబు దారి తనంతో పని చేసేలా రూపొందించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం ముత్తారం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్వహించి భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర రపభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కాగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకార అధికారులు అందించిన ఆర్డర్లపై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పీలు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహశీల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్‌గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పని సరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని అన్నారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్‌లో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతిలో సులభమైన మోడల్స్ మాత్రమే ఉండి, సులభవంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని, తహశీల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు అపీల్ వ్యవస్థను వెసులు బాటు కల్పించినట్లు తెలిపారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్, తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, రైతులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## ఉగ్రదాడిని నిరసిస్తూ నంది కమాన్ వద్ద పాక్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



ముఝ్మూకాశ్మీర్ పహల్గాంలో హిందువులపై జరిగిన ఉగ్రదాడికి నిరసనగా వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నంది కమాన్ వద్ద పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేసి, హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చింతపల్లి వెంకటేశ్వర రావు, సీనియర్ నాయకులు లింగంపల్లి శంకర్, ఏరెడ్డి రాజిరెడ్డి, గుండెకర్ల లక్ష్మణ్, బిజెవైమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింక అనిల్, మండల ఉపాధ్యక్షులు బీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జింక శ్రీనివాస్, కార్యదర్శులు కొలనూరి సంజీవ్ రెడ్డి, చొక్కాల మధు, కోశాధికారి సోలంకి అరవింద్, బూత్ అధ్యక్షులు సిల్వెని ప్రశాంత్, గణేష్, కంసాని రాము, చింతకుంట నర్స య్య, నాయకులు పోచంపల్లి శ్రీకాంత్, ముదం శ్రీనివాస్, ముడికే రాములు, చెర్ల దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## ఉగ్రదాడి ఘటన అమానుషం

మంథని ప్రభాతవార్త:



జమ్ము కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి ఘటన అమానుషమని మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వి ఎల్ ఎన్ హరిబాబు పేర్కొన్నారు. గురువారం మంథని కోర్టు ప్రాంగణంలో అధ్యక్షుడు హరిబాబు ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ సభ్యులు జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడి ఘటనను ఖండిస్తూ దాడిలో మరణించిన వారికి నివాళులర్పించారు. అనంతరం నూతనంగా నియామకమైన సివిల్ జడ్జి భవాని తో బార్ అసోసియేషన్ సభ్యులు పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ సయేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రఘోత్తం రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, సీనియర్ జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.జి3 ఏరియాలో పర్యటించిన కార్పోరేట్ స్టోర్స్ జి.యం

రామగిరి ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ కార్పొరేట్ స్టోర్స్ విభాగం జనరల్ మేనేజర్ పి.ఎలీషా గురువారం రామగుండం3 ఏరియాలోని ఓసిపి 1, ఓసిపి2 ఉపరితల గనులను సందర్శించారు. రామగుండం3 ఏరియాలో పర్యటించిన సందర్భంగా రామగుండం3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ సి.హెచ్. వెంకట రమణ, ఇతర అధికారులు వారిని శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం వారు సంబధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో స్టోర్ లలో యంత్రాల విడిభాగాల ప్రక్రియవిధానం, మెటీరియల్ అఫ్ కీపింగ్ సంబధించిన విషయాలపై చర్చించారు. అనంతరం పిట్ స్టోర్స్ ను తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ స్టోర్స్ మెటీరియల్ ఇన్వెంట్రీ తగ్గించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, డిజిఎం సిహెచ్ కాశీ విశ్వేశ్వర రావు, ప్రాజెక్ట్ ఇంజినీర్లు ఉదయ భాస్కర్, చంద్ర శేఖర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవ సంబరాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

.పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని శ్రీ ఆదర్శ యుపిఎస్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కరెస్పాండెంట్ చిప్ప భాస్కర్, ప్రధానోపాధ్యాయురాలు చిప్ప సుజాత అధ్యక్షతన చేపట్టారు. ప్రతి తరగతిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రథమ, ద్వితీయ ర్యాంక్ విద్యార్థులను సన్మానించారు. ఏప్రిల్ నెలలో జరిగిన ఎస్జిఎఫ్ తంగత మార్షల్ ఆర్ట్స్ అండర్ 14 44 విభాగంలో పాల్గొని ప్రశంస పత్రకం సాధించిన ఇల్లందుల వర్షిత్ గౌడ్‌ను కరెస్పాండెంట్ చిప్ప సుజాత భాస్కర్ సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అలాగే విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతి పట్ల ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కరాటే మాస్టర్ వెంకటేష్ పాల్గొన్నారు.

# పోలీస్ కళాబృందంచే సామాజిక అంశాలపై అవగాహన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మూఢనమ్మకాలు, ఆత్మహత్యల నివారణ రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజంట్ల మోసాలు ఫైబర్ నేరాలు నివారణపై అవగాహన సీసీ కెమెరాల ఆవశ్యత గురించి పోలీస్ కళాబృందంచే మండలంలోని రాఘవపట్నం గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల మాయమాటలు నమ్మి మోసపోవద్దని ఎవరైనా అలా మోసపోయినట్లైతే 1930 కి ఫిర్యాదు చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు కెమెరాల ఏర్పాటు వల్ల గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుస్తుందని నేరస్తులను పట్టుకోవడంలో కీలకంగా మారుతుందని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా చదువుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. వాహనదారులు డ్రైవింగ్ చేసే సమయంలో మద్యపానం సేవించకూడదని లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. గ్రామాలలో అనుమానాస్పదంగా వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మూఢనమ్మకాలు ,మంత్రాలు, తంత్రాలు నమ్మ వద్దని స్థానికంగా ఏలాంటి సమస్యలు ఉన్నా స్థానిక పోలీస్ స్టేషన్లో తెలుపలన్నారు లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని భీమ్రాజు పల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవములు బ్రహ్మశ్రీ అత్తులూరి బాల శంకర్ శాస్త్రి, నాగుల మల్యాల వీరాచార్యులు కరకముల చేతుల మీదుగా ఆలయ ధర్మకర్త చింతపండు తిరుపతిరెడ్డి, శశికళ దంపతులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం శ్రీ అభయాంజనేయ స్వామి వారికి అభిషేకం, బొడ్రాయికి గ్రామస్తులచే జలాభిషేకం, మహా కలశం పూజ, పుణ్యాహవాచనం, సర్వదేవతాహవనం, అష్టోత్తర శతకలశ దేవతా ఆవాహనం, అగ్ని ప్రతిష్టాపన హోమాలు, పూజలు వైభవంగా జరిగాయి. వేద పండితులకు ఘనంగా సన్మానం చేశారు. సాయంత్రం శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఉత్సవ ఊరేగింపు కన్నుల పండువగా జరిగింది. భక్తులకు శీల అశోక్ కళావతి దంపతులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జెసి కందుకూరి కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మెన కుమార్, వైస్ చైర్మన్ సింగారం మహేష్, సభ్యులు కంది స్వామి, సింగారపు లచ్చయ్య, రేవెల్ల సత్తయ్య, పొట్ట తిరుపతి, చింతల మల్లేష్, మాజీ



ఉపసర్పంచ్ దూస రవి, సామల జనార్ధన్ , కిరణ్, రేవెల్ల గంగయ్య, బ్రాహ్మణులపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వేసవి కాల శిక్షణ శిబిరం

జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రములోని జూపిటర్ పాఠశాలలో విద్యార్థులకు న్యూ లియోస్ ఫౌండేషన్ ఆద్వర్యంలో ఉచిత వేసవి కాల శిక్షణ శిబిరం ప్రారంభం చేస్తామని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. 2015 వ సంవత్సరంలో న్యూ లియోస్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి 2015 సంవత్సరం నుండి అనేక కార్యక్రమాలతో పాటు ఉచిత వేసవి కాల శిక్షణ శిబిరములు నిర్వహించినాము అని, ఫౌండేషన్ ఆద్వర్యంలో వేసవి కాలం లో 2015 లో బాలికలకు ఉచిత కరాటే శిక్షణ, 2016 లో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, పర్సనాలిటీ డెవలప్మెంట్ తరగతులు, 2017 లో మహిళలకు కుట్టు మిషన్, బ్యూటీషియన్ ట్రైనింగ్, 2018 లోవిద్యార్థులు అన్ని రకాల నృత్యాలలో శిక్షణ 2019 లో మహిళలకు మగ్గం వర్క్ లో ఉచితంగా శిక్షణ అందించామన్నారు. 2020 నుండి కోవిడ్ కారణంగా వేసవి కాల శిక్షణ శిబిరాలు నిర్వహించలేకపోయాము అని, ఈ సంవత్సరం నుండి గతం లో మాదిరిగా జూలపల్లి మండల కేంద్రంలోని జూపిటర్ పాఠశాల లో విద్యార్థులకు ఈ నెల 28 వ తేదీ నుండి మధ్యాహ్నం 03. గంటల నుండి 06 గంటల వరకు 30 రోజుల పాటు ఉచిత వేసవి కాల శిక్షణ శిబిరం ఏర్పాటు చేసి వేదిక్ మాథ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, వ్రాయడము, చదవడము, మెడిటేషన్, యోగాసనాలు, మెమొరీ ట్రైనింగ్, మైండ్ గేమ్స్, పజిల్స్, దేశభక్తి మొదలైన అంశాల తో పూర్తి స్థాయి పర్సనాల్టీ డెవలప్మెంట్ క్యాంప్ నిర్వహించనున్నాము. ఇట్టి శిబిరములో శ్రీ రామకృష్ణ వివేకా సేవ సమితి, కరీంనగర్!! చేంజ్ మెమొరీ అకాడమీ, కరీంనగర్ వారి అధ్యాపకులచే శిక్షణ అందిస్తామని, ఇట్టి శిబిరము లో విద్యార్థులకు శిక్షణ పూర్తిగా ఉచితము గా అందిస్తామని పుస్తకాలను కొనుక్కోవాల్సి ఉంటుందని తెలిపారు.

# ఉగ్రవాదుల దాడిని ఖండిస్తున్నాం

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఉగ్రవాదుల దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ పార్టీ కార్యాలయం మోతే రోడ్డు లో జమ్ము కశ్మీర్ పహల్గామ్ లోఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి ఆత్మశాంతి కలగాలని ప్రార్థిస్తూ, మౌనం వహించి, కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,జగిత్యాల నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు. పహల్గాన్ సంఘ టన చాలా దురదృష్టకరం100 పైగా దేశాలు ఉగ్రదాడిని ఖండించి భారత్ కు అండగా నిలిచాయి... ఉగ్ర వాదులు మతం పేరుతో చంపడం అనేది కొన్ని మతతత్వ శక్తులు రెచ్చగొట్టే అవకాశం ఉంది. మత విద్వేషాలు రెచ్చగొట్టడం ప్రధాన కారణంగా కనిపిస్తుంది అన్నారు. ఇలాంటి సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అమాయకులు బలి కాకుండా చూడాల్సిన బాధ్యత



అందరిపై ఉంది. పేదరికం పై అందరం కొట్లడాలి అని కుల మతాల చిచ్చులు పెట్టీ కాదని అన్నారు. కశ్మీర్ లో పర్యాటకం దెబ్బతీయటం, మత విద్వేషాలు రెచ్చగొట్టడం వల్ల భారత దేశంలో సెక్యులర్ దేశంలో ఎలాంటి ప్రభావం ఉండదని అన్నారు. ఉగ్రవాదులను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పట్టుకొని కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు.

# వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చూడాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో జగిత్యాల నియోజకవర్గ మిషన్ భగీరథ మరియు ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులతో వేసవికాలంలో త్రాగునీటి సమస్య రాకుండా అవసరమైన చర్యలు తీసుకో వాలని సమీక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు. ఈ సమీక్ష సమావేశం లో జగిత్యాల నియోజకవర్గం లో పలు మండలాలలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం నిమిత్తం బీర్పూర్ మండలంలో లంబాడి తండా నాయకపు గూడెం కందేన కుంట లో మరియు సారంగాపూర్ మండలంలో నాయకపూ గూడెం భీమిరెడ్డిగూడెం మరియు రాయికల్ కొత్తపేట, తూరక కాశి నగర్, జగిత్యాల లో మోతే ఎస్సీ, ఎస్టీ కాలనీలో నూతన ట్యాంకులను నిర్మించి ప్రజలకు నీటి సరఫరా అందిస్తున్నాం. వేసవిలో ప్రజలకు ఎక్కడా త్రాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి గ్రామాలలో కంట్రోల్ వాల్ నీటి సరఫరా లో గ్రామ కార్యదర్శి, కారోబార్ వాటర్ లెవెల్ కమిటీతో భాగస్వామ్యం చేసి నీటి వృధాను అరికట్టి నీటి సరఫరా అయ్యే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ రమేష్ ,డీఈలు రామారావు, జలంధర్ రెడ్డి, ఏఈలు, పాల్గొన్నారు

# ధర్మపురి వార్త



## మల్లాపూర్ గురుకులంలో మెరిసిన అని ముత్యాలు

ధర్మారం ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని మల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠ శాల కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపీసీ లో ఎం వైష్ణవి 960, బైపీసీ లో ద్వితీయ సంవత్సరం బి అశ్విని 979, ఎంపీసీ ప్రథమ సంవత్సరం బిహారిని 458, బైపీసీ ప్రథమ సంవత్సరం బీ సంగీత 429, సీజిటి సెకండ్ ఇయర్ వి వైష్ణవి 941, ప్రథమ సంవత్సరం సీజిటిలో సంధ్యారాణి 469 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారు. వీరిని ప్రిన్సిపల్ దేవసేన అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో గురుకుల పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం గర్వకారణ మన్నారు. గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలు సాధించారని తెలిపారు.

## నృసింహాలయాన్ని దర్శించుకున్న జాతీయ పసుపు బోర్డు చైర్మన్

ధర్మపురి, ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి దేవాలయాన్ని జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి గురువారం దర్శించుకున్నారు. దేవాలయంలో అధికారులు, సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దేవస్థానం అర్చకులు వేద పండితులు దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి శేషవస్త్రం తోపాటు చిత్రపటాన్ని పంపిణీ చేశారు. ఆలయ చైర్మన్ జక్కు రవీందర్ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడిని ఖండిస్తున్నాం

### కొవ్వొత్తులతో నివాళులర్పించిన ముస్లిం నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఉగ్రవాదుల దాడిని ఖండిస్తున్నామని జగిత్యాల ముస్లిం నాయకులు పేర్కొన్నారుకాశ్మీర్ లోని పాహెల్గంలో అమాయక టూరిస్టుల పై ఉగ్ర ద్దాడిని నిరసిస్తూ జగిత్యాల ముస్లింల పక్షాన లడ్డు ఖాజ చౌ రాస్తా నుండి టవర్ సర్కిల్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి టవర్ సర్కిల్ వద్ద మృతులకు రెండు నిమిషాలు మౌనం పాటించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ముస్లిం నాయకులు మాట్లాడుతూ ఈ దాడి మానవాళి పై జరిగిన దాడి ఈ దాడి భారత దేశం పై జరిగిన దాడి మరియు ఈ దాడి భారతీయుల పై జరిగిన దాడి దీనిని జగిత్యాల ముస్లింల పక్షాన మేము తీవ్రంగా ఖండిస్తున్నామని మరియు కేంద్ర ప్రభుత్వం ప్రతీకార చర్య చేపట్టాలని ఉగ్రవాదాన్ని తుద ముట్టించాలని కోరారు. భారతీయులందరు ఉగ్రవాదాన్ని వ్యతిరేకంగా ఐకమత్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు.

# రైతు శ్రేయస్సు కోసమే భూ భారతి నూతన చట్టం

**కలెక్టర్ పమేలా సత్పతి**

శంకరపట్నం, ప్రభాతవార్త:



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా భూభారతి చట్టం రైతుల శ్రేయస్సు కోసమే నూతన ఆర్‌వోఆర్ చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం శంకరపట్నం మండల కేంద్రం లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో తహసిల్దార్ బత్తుల భాస్కర్ ఆధ్వర్యంలో భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై ముందుగా కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి సంతాపంగా మోనం పాటించారు. అనంతరం మాట్లాడారు ప్రతి రైతు భూభారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ చట్టం వల్ల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసే ముందు భూముల వివరాలు పూర్తిస్థాయిలో సర్వే చేసి మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని సూచించారు.



సాదాబైనామా దరఖాస్తులు కూడా పరిష్కారమవుతా యన్నారు. భూ సమస్యల పరిష్కారానికి అప్పీలు వ్యవ స్థ ఉందని, ఆధార్ కార్డు లాగానే భూదార్‌కార్డుల భూ యజమానులకు జారీ, ఇంటి స్థలాలు, ఆబాది, రైతులకు ఉచిత న్యాయ సహాయం ఈ చట్టం లో పొందుపర్చారన్నారు. గ్రామ రెవెన్యూ రికార్డుల్లో మోసపూరితంగా నమోదై ఉంటే వాటిని రద్దు చేస్తామ న్నారు. ఈ నెల 30 వరకు అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. భూ భారతి చట్టం ప్రకారం పకడ్బందీగా భూ రికార్డుల నిర్వహణ ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఎలాంటి వివాదాలు లేకుండా భూసమస్యలకు పరిష్కారం ఉంటుందని, రైతులకు ఇబ్బందులు లేకుండా కొత్త చట్టంలో కీలక సెక్షన్లను పొందుపరిచామన్నారు. కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీ ్ర కిరణ్ మాట్లాడుతూ.. ధరణి పోర్టల్ కారణంగా భూ సమస్యలు పెరిగిపోయాయని అన్నారు. అప్పుడు కేవలం భూ సమస్యలను పరిష్కరించే అధికారం కలెక్టర్ కి ఉండేదని.. నూతన చట్టంతో కిందిస్థాయి అధికారులకు కూడా అధికారాలు ఇచ్చారని తెలి పారు. ఏవైనా భూసమస్యలు ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని రైతులకు సూచించారు. సాధ్యమైనంత త్వరగా దరఖా స్తులను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు మాట్లాడుతూ చట్టంలోని వివిధ రకాల సెక్షన్లను వివరించారు. సాదా బైనామా పెండింగ్ దరఖాస్తులపై కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని.. ప్రస్తుత ఈ కొత్త చట్టంలో పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతుల నుంచి సలహాలు సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ ఎంపీ ఓ ప్రభాకర్ డిప్యూటీ తాసిల్దార్ పార్థసారథి హుజురాబాద్ మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య రెవెన్యూ గిద్దావర్లు బాలకిషన్, ప్రత్యూష గ్రామపంచాయతీ కార్యదర్శులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ సాదా బైనామాలకు భూ భారతితో పరిష్కారం

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-భూ భారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న కలెక్టర్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులు నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతితో పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. గురువారముగంభీరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు వివరించారు. పిఒటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేయడంతో పాటు, హక్కుల రికార్డుల వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని




వెల్లడించారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూభారతి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని వెల్లడించారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తు



చేశారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైతుల పలు ప్రశ్నలకు కలెక్టర్ వారికి సమాధానం ఇస్తూ నివృత్తి చేశారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, తహసీల్దార్ మారుతి రెడ్డి, వ్యవసాయ అధికారి సలావుద్దీన్ లతోపాటు రెవెన్యూ మరియు వ్యవసాయ సిబ్బంది పలు రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

మెట్ పల్లి-ప్రభాతవార్త:

నియోజకవర్గ పరిధిలో ప్రజాసమస్యలపై దృష్టి సారించి, సమస్యల పరిష్కారానికి తన వంతుగా శాయశక్తులా కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాల యంలో పట్టణ, మండలానికి చెందిన కళ్యాణలక్ష్మీ ్ర, షాధి ముబారక్ చెక్కులను గురువారం ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, తమ పరిధిలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే.. సంబంధిత అధికారుల, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇబ్బందులు తొలగించే ప్రయత్నం చేస్తానని తెలిపారు. పట్టణ, మండల కేంద్రానికి చెందిన 90 మంది లబ్ధిదారులకు గాను రూ. 9,010,440/ల విలువగల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందచేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, నాయకులు ఒజ్జెల బుచ్చిరెడ్డి, బంగారు కాళ్ళ కిషోర్, పీసు తిరుపతి రెడ్డి, పుల్ల సాయగౌడ్, డాకూరి వెంకటేష్, ఆకుల రాజారెడ్డి, శ్రీధర్, ఒజ్జెల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..



# భూ సమస్యల సత్వర పరిష్కారమే భూ భారతి

**- రైతులకు భూ హక్కుల హామీ, డిజిటల్ కార్డులతో భూవివాదాలకు చెక్**

**- భూభారతి చట్టం అవగాహన కార్యక్రమంలో**

**కలెక్టర్ సత్యప్రసాద్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

కొడిమ్యాల-ప్రభాతవార్త:






తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు, గ్రామాల ప్రజలకు భూమిపై హక్కులు కల్పించే ఉద్దేశ్యంతో భూ భారతి పథకాన్ని ప్రారంభించిందని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి సమస్యల్ని పారద్రోలి గ్రామాల రైతుల భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూభారతి పథకాన్ని ప్రవేశపెట్టిందని గురువారం రోజున మండలంలోని ఎల్ కే గార్డెన్స్ లో పథకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ సత్యప్రసాద్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ప్రజల పాలిట శాపంగా మారిన గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టంను బంగాళాఖాతంలో పడేసామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ధరణి చట్టం ప్రభుత్వ పెద్దలకు వరంగా మారిందని.. ప్రస్తుతం ప్రవేశపెడుతున్న భూభారతి చట్టం రైతుల పాలిట వరంగా మారనుందని రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఈ చట్టం ద్వారా రైతులకు భూమిపై హక్కులు కల్పించడం మిగతా సమస్యల్ని పరిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్యే సత్యం అన్నారు. ఈ భూభారతి చట్టం జూన్ రెండవ తేదీన ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడానికి కృషి చేస్తున్నామని అన్నారు. గతంలో 39.5 లక్షల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటికి మరల స్టాంపు డ్యూటీలు కట్టించి సమస్యల్ని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా భూముల వివరాలను డిజిటలైజ్ చేసి, అసలైన యజమానులకు భూహక్కులను సమర్థంగా కేటాయించడం లక్ష ్యంగా భూముల రికార్డులను పక్కాగా నిర్వహించడం, భూవివాదాలను తగ్గించడం, రైతులకు ధృవపత్రాలు అందించడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన భూ చట్టాలు 1940 సంవత్సరం చట్టం 1971 సంవత్సరం చట్టంలో తహసిల్దార్ పట్వారిలకు భూ సమస్యలను పరిష్కరించే అవకాశం ఉండేదని కానీ 2020లో అమలు చేసిన భూచట్టం ధరణి లో సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కల్పించలేదని ప్రస్తుతం 2025లో ప్రారంభం కానున్న భూభారతి చట్టం భూమి సమస్యలను పరిష్కరించి ప్రతి రైతుకి తన భూమిపై హక్కు కల్పించడమే లక్ష ్యంగా పెట్టుకొని పథకాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ అన్నారు. మానవునికి భూమికి మధ్య సంబంధం విడదీయరానిదని గతంలో భూ హక్కుల కోసం కొమరం భీం లాంటి వ్యక్తులు పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ గౌడ్, తహసిల్దార్ రమేష్ ఎంపీడీవో స్వరూప, మండల వ్యవసాయ అధికారిని జ్యోతి, ఇన్చార్జి ఎపిఎం పద్మ, ఆర్ ఐ కరుణాకర్, డిప్యూటీ తహసిల్దార్ కిరణ్, మల్యాల సిఐ నీలం రవి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ మహిపాల్ రెడ్డి, మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, పాక్స్ చైర్మన్ కొడిమ్యాల రాజనర్సింగరావు, పూడూర్ పాక్స్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొడిమ్యాల ప్రభాకర్ రెడ్డి మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాజుల అజయ్ గౌడ్, మాజీ కేడిసిసిబి డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాపిరెడ్డి, రాజమల్లు, వివిధ శాఖల ప్రభుత్వాధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను అంతమొందించాలి

గోదావరిఖని,ప్రభాతవార్త:



కాశ్మీర్‌లోని పహల్గాంలో మారు పోలీసు వేషంలో వచ్చి విచక్షణ రహితంగా పర్యాటకులపై బుల్లెట్లతో దాడులు చేసిన పాకిస్తాన్ ప్రేరేపిత లష్కర్ ఈ తోయిబా ఉగ్రవాదులను అంతమొందించాలని రామగుండం కార్పోరేషన్ ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు షేక్ హాజీ అలీ, వర్కింగ్ ప్రెసిడెంట్ మీర్ జాకీర్ అలీ, ప్రధాన కార్యదర్శి షేక్ హుస్సేన్ బాజీ డిమాండ్ చేశారు. గురువారం ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో ఆర్గనైజేషన్ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత పౌరులపై జరిగిన ఉగ్రదాడికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదాన్ని కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని, దేశవ్యాప్తంగా ఉన్న పౌరులంతా ఘటనను ముక్తకంఠంతో ఖండిరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, జానీ, మునవర్, షఫీ ఆటో, మోయిన్, సమీర్ సోహెల్, షానవాజ్, అఫ్జల్, తాజ్, సయ్యద్ గౌస్ పాషా, అన్వర్, బుర్హాన్, అంకుష్, నిజాం తదితరులున్నారు.

## కొవ్వొత్తుల ర్యాలీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



భూతల స్వర్గం కాశ్మీర్ లోని పహల్గం లోని టూరిస్టుల మీద జరిగిన తీవ్రవాదుల దాడిని నిరసిస్తూ చౌరస్తాలో కోడూరి రమేష్ ఆధ్వర్యంలో క్రోవత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి కందుల సంధ్యా రాణి మాట్లాడుతూ, ఇది పిరికి పందల చర్యగా అభివర్ణించారు. హిందువులు అని తెల్సుకొని మరి చంపారు అంటే దీనికంటే హేయం ఇంకేం లేదు, హిందు సమాజం ఏకం అవ్వాలాని కోరారు. కార్యక్రమంలో భాస్కర్ రెడ్డీ, యాదగిరి సత్తయ్య, గోగుల్ రవీందర్ రెడ్డి, తోట కుమార్, జనగామ శివరాం, మాదరబోయిన రాకేష్, ఉరుగొండ అపర్ణ, పద్మ, బంగ మహేష్, శ్యామ్ పటేల్, బుషిపక సంతోష్, ఆశిష్, శివ కృష్ణ, అందే రాజ్ కుమార్, అంగలి సంతోష్, పాకాల నరసింహ రెడ్డి, బియ్యల మహేందర్, జక్కుల ప్రవీణ్, రామగిరి నరేష్, జక్కన బాలు, గంగ రాజు, హరిన్ పటేల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జరుగుతున్న ఓపెన్ స్కూల్ పరీక్షలు

**జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్!! ఎస్ఎస్‌సి, ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12:00 మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్స్‌లలో ఓపెన్ స్కూల్ ఎస్ఎస్‌సి, ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయని, ఎస్ఎస్‌సికు 1 పరీక్షా కేంద్రం, ఇంటర్మీడియట్‌కు 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 4 సెంటర్లను సందర్శించారని తెలిపారు. 10వ తరగతి పరీక్షకు 288 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 253 మంది విద్యార్థులు హాజరయ్యారని, ఇంటర్ పరీక్షకు 186 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 157 మంది విద్యార్థులు హాజరయ్యారని, పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, మాల్ ప్రాక్టీస్ జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రభుత్వం హాజ్ యాత్రికులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది

**-ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





ప్రభుత్వం హజ్ యాత్రికులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ ముస్లిం మైనార్టీ షాది ఖానాలో హజ్ యాత్రికులకు వాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ .హజ్ యాత్రికులకు వ్యాక్సిన్ వేసిన వైద్యులు.అనంతరం పహాల్గామ్ లో హిందువులపై కాల్పులను ఖండిస్తూ మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించిన ఎమ్మెల్యే, నాయకులు,మైనార్టీ నాయకులు,అధికారులు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హజ్ యాత్రికులకు అన్ని వసతులు కల్పిస్తుంది.తీవ్ర వాద దాడులను దేశమంతా ఖండించాల్సిన అవసరం ఉంది.సెక్యులర్ దేశంలో హిందూ ముస్లిం అన్ని వర్గాల మతాల ప్రజలు అన్నదమ్ముల వలే కలిసి జీవిస్తున్నాం..కశ్మీర్ లో పహల్గాం లో పాకిస్తాన్ ఉగ్ర మూకలు హిందువుల పై దాడి చేసి హింసాయుత వాతావరణం సృష్టించి దేశంలో అల్లర్లు జరిగేలా పన్నాగం పన్నారు..హార్స్ రైడర్ అదిల్ హుస్సేన్ షా అనే యువకుడు సైతం ప్రాణాలు కాపాడే ప్రయత్నం లో ఉగ్ర మూకల చేతిలో చనిపోవడం చాలా బాధాకరం.. ఉగ్రవాదులు దేశంలో హింసాయుత వాతావరణం సృష్టించి కాశ్మీర్ లో శాంతిని పర్యాటక రంగాన్ని దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారు.హజ్ యాత్రికులు మక్కా లో దేశం ఐకమత్యం గా ఉండాలని,చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇవ్వాలని అల్లాను ప్రార్థించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రమోద్ ,ఎమ్మార్వో కయ్యుమ్ ,నాయకులుగిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్ ,అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, మన్సూర్, దుమల రాజ్ కుమార్, వీరబత్తిని శ్రీనివాస్ ,తొలిప్రేమ శ్రీను, అహమ్మద్ ,ఫరూక్, జమ్మూ, ముకీమ్ ,జిలానీ, జావేద్ హైదరపల్లి, ప్రభాత్,గిరి,శరత్ రావు,ములసపు మహేష్,మనోహర్,రహీం,క్రాంతి, ఉప్పరీ రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మా తాత రైతు కావడం వల్లే ఐఏఎస్ అయ్యా

**రైతు సదస్సులో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

తల్లాడ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు పంటలపై సూచనలు, సలహాలు ఇవ్వడంతో పాటు రైతుల నుండి కూడా పంటల సాగుపై సలహాలు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వ్యవసాయశాస్త్రవేత్తలకు విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో వైరా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు సదస్సులో పలువురు శాస్త్రవేత్తలతో పాటు, సైన్స్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజల్వన చేసిన అనంతరం మాట్లాడుతూ ఏ రంగంలోనైనా రాణించాలంటే విషయాలపై అవగాహన పెంపొందించుకోవాలని, కలెక్టర్‌గా ఉన్న రైతు కుటుంబం నుండే వచ్చానని, ప్రతి ఒక్కరు కూడా ఆయా రంగాలలో అవగాహన పెంపొందించుకుని సలహాలు తీసుకుంటేనే ఆయా రంగాలలో రాణిస్తారని గుర్తు చేశారు. ఆయా రంగాలపై పూర్తి అవగాహన పెంపొందించుకుంటేనే భవిష్యత్తులో రాణిస్తారని అహం వీడితే మంచి ఫలితాలు వస్తాయని, గుర్తు చేశారు. వ్యవసాయ విద్యాలయంలో శాస్త్రవేత్తలుగా తయారైన యువ శాస్త్రవేత్తలు వ్యవసాయ పంటలపై రైతులకు పంటల దిగుబడిపై పూర్తి సహకారం అందించాలని కోరారు. రైతే దేశానికి వెన్నుముక అనే నినాదాన్ని యువ శాస్త్రవేత్తలు రైతుకు పండించిన పంటపై గిట్టుబాటు అయినప్పుడే ఆ నినాదం నిజమౌతోందని, రైతులను గౌరవించాలని గుర్తు చేశారు. తన తాత రైతు కావడం వల్లే తాను ఐఏఎస్ అయ్యానని ఈ సందర్భంగా యువ శాస్త్రవేత్తలను కలెక్టర్ అభినందించారు. పాల్గొన్నారు.

## పెనుభూతంగా మారిన ఉగ్రవాదాన్ని అంతమొందించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రపంచ అభివృద్దికి పెనుభూతంగా మారిన ఉగ్రవాదాన్ని అంతమొందించాలని పెద్దపల్లి జిల్లా జర్నలిస్టులు అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గాం వద్ద అమాయక ప్రజలపై చేసిన ఇస్లామిక్ ఉగ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిరచారు. మృతులకు గురువారం స్థానిక కమాన్ చౌరస్తా వద్ద క్యాండిల్లు వెలిగించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. దోషులను అత్యంత కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా మానవత్వానికి వ్యతిరేకమేనని, కూకటివేళ్ళతో పెకిలించి శతృదేశం వెన్నులో వణుకు పుట్టించాలని భారత ప్రభుత్వాన్ని కోరారు. శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అందరూ కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇస్లామిక్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు బెజ్జంకి నరేష్, కాల్వ రమేష్, అంకరి ప్రకాశ్, గుడ్ల శ్రీనివాస్, ఎర్రోజు వేణుగోపాల్, వీరమల్ల విద్యాసాగర్ రావు, తంగళ్ళపల్లి మధు, తిర్రి తిరుపతి, పంది కుమార్, పోగుల విజయ్, తిర్రి సుధాకర్, మోదుంపల్లి సాగర్, ఆర్కుటీ మల్లేష్, బొల్లం వేణు, ఈదునూరి నైజెపాల్, పెర్క నీరజ్, తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ..ఒకరు మృతి

**ముగ్గురికి గాయాలు**

సారంగాపూర్ ప్రభాత వార్త:





మండలంలోని కోనాపూర్ వద్ద గురువారం రాత్రి రెండు బైకులు ఢీకొట్టుకోగా జగిత్యాల రూరల్ మండలం గుల్ల పెట్ గ్రామానికి చెందిన భేతి మధు (32) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు స్థానికులు పోలీసుల కథనం ప్రకారం బెతి మధు ద్విచక్ర వాహనంపై కొనాపూర్ మీదుగా వెళ్తుండగా రూరల్ మండలం గుల్లపేట్ గ్రామానికి చెందిన యువకులు ద్విచ్రవాహనంపై వస్తుండగా డికొట్టుకోగా జగిత్యాల రూరల్ మండలం బలపెల్లి గ్రామానికి చెందిన బేతి మధు మృతి చెందాడు . జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట, బాలపల్లి గ్రామాలకు చెందిన యువకులు గాయపడ్డారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది వారిని జగిత్యాల ప్రధాన ఆసుపత్రి కి తరలించారు ,తదుపరి కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దత్తాద్రి తెలిపారు.

## సంజయ్ సింఘ్వీ మృతి కార్మిక వర్గానికి తీరని లోటు

తల్లాడ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

టియుసిఐ తల్లాడ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సంజయ్ సింఘ్వీ మృతి కార్మిక వర్గానికి తీరని లోటు అని టియుసిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్‌మియా అన్నారు. మండల కేంద్రమైన తల్లాడలో గురువారం సింగ్వి చిత్రపటానికి పూలమాల వేసి, మౌనం పాటించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా లాల్‌మియా మాట్లాడుతూ కామ్రేడ్ సంజయ్ మృతి పార్టీకి, మన దేశ విప్లవ కమ్యూనిస్టు ఉద్యమానికి అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర నష్టం అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్ళటానికి కార్మిక వర్గం కృషిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ తల్లాడ బ్రాంచి కమిటి నాయకులు డి. రమణ, ఉపేందర్, నాయక్, పీర్‌సాహెబ్ బాబు, కన్నయ్య తదితరులున్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలసిన కలెక్టర్

*మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్24,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మహ్మద్ అబ్దుల్ రఫిని గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మర్యాదపూర్వకంగా కలసి పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి జిల్లాకు సంబందించిన విషయాలను కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు.

## భూ భారతితోనే భూసమస్యలు పరిష్కారం

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*బచ్చన్నపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి (భూమిపై హక్కుల రికార్డు చట్టం)తోనే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. గురువారం మండలకేంద్రంలోని రైతువేదికలో తహసీల్దార్ ప్రకాష్‌రావు అధ్యక్షతన భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఆర్ ఓఆర్ చట్టం భూభారతి తో సులభంగా పరిష్కారం లభిస్తుందని అన్నారు. రైతులు మోకాపై ఏళ్ల తరబడిగా ఉండి పట్టాదారు పాసుపుస్తకం పొందని వారికి కొత్త ఆర్ఓఆర్ చట్టం ద్వారా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పట్టాదారు పాసు పుస్తకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ధరణి రిజిస్ట్రేషన్ లో పొరపాట్లు జరిగినా సరిదిద్దేందుకు అధికారులు అవకాశం ఉండేది కాదని, రైతులు, పేదలు కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం మొత్తం పారదర్శకంగా ఉంటుందన్నారు. గతంలో పేద రైతులు భూ సమస్యలపై తమకు ఫిర్యాదు. చేసినా వారికి న్యాయం చేయలేక నిస్సహాయంగా ఉండాల్సి వచ్చేదని, భూ భారతితో బాధితులకు సాయంచేసే అవకాశం లభించిందన్నారు. భూభారతి ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న రోజునే పట్టాదార్ పాసుస్తకం అందుతుందని తెలిపారు. పాతఅర్జీలకు, సాదా బైనామాలకు భూ భారతిలో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అనంతరం రైతుల అడిగిన సమస్యలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపీరామ్, డీ.ఏ.ఓ రామారావు నాయక్, అడిషనల్ కలెక్టర్ సుహాసిని, తహసీల్దార్ ప్రకాష్‌రావు, మండల వ్యవసాయశాఖ అధికారి విద్యాకర్‌రెడ్డి, ఎంపీడీఓ మల్లికార్జున్, డిప్యూటీ తహశీల్దార్ ఫణికిశోర్, వివిధ గ్రామాల ఏఈవోలు, వివిధ పార్టీల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపుల నిర్వాహణపై సమీక్షా

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి ఐ డి ఓ సి నందు అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సరస్వతి పుష్కరాల గురించి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ తో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగినది పుష్కరాల యందు అవసరమైనటువంటి డాక్టర్స్ గురించి స్టాప్ గురించి క్యాంపుల గురించి డిస్కస్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ఆరోగ్య వైద్యాధికారిడాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ.. మెయిన్ క్యాంప్ కాళేశ్వరం నందు ఆర్థోపెడిక్ డాక్టర్, అనేస్తీసియా డాక్టర్,జనరల్ మెడిసిన్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్ కావాలని తెలియజేయడం జరిగింది. జిల్లా ఆస్పత్రి నుండి సూపరిండెంట్ డాక్టర్ నవీన్ మాట్లాడుతూ స్పెషలిస్ట్ డాక్టర్లు తమ వద్ద తక్కువగా ఉన్నారని హాస్పిటల్ నిర్వహణకు వారి సేవలు చాలా అవసరమని, పుష్కరాల నిర్వహణకు వేరే డిస్ట్రిక్ట్ నుండి స్పెషల్ డాక్టర్స్ ని తీసుకోవాలని సూచించారు. నేడు అంతర్జాతీయ మలేరియా దినోత్సవం సందర్భముగా ర్యాలీ, వారి వారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని డిఎంహెచ్ఓ తెలియ జేశారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు, మెడికలఫీసర్లు, సంబంధిత ఉద్యోగులు పాల్గొన్నారు.



## ముస్తాబాద్ లో కార్పొరేట్ జగదాంబ జ్యువెలరీ షాపును ఏర్పాటు చేయవద్దని నిరసన

*ముస్తాబాద్ ప్రభాతవార్త*

ముస్తాబాద్ మండల కేంద్రంలో స్థానిక స్వర్ణకారులు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట స్వర్ణకారుల మండల అధ్యక్షులు చింతూరు బాలయ్య ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు వీరికి సంఘీభావంగా పలు పార్టీ నేతలు ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతుగా రిలే దీక్షలు కూర్చొని సంఘీభావం ప్రకటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్తాబాద్ పట్టణంలో రాజస్థాన్ జగదాంబ జ్యువెలరీ షాపు పెడుతున్నారని దాని వలన స్థానికంగా ఉన్న స్వర్ణకారుల కులవృత్తులు ఉపాధి దెబ్బతింటాయని. మా బతుకులు రోడ్డున పడతాయని అధికారులు వెంటనే స్పందించి ఆ జువెల్లరీ షాపు వాళ్ల తమ పనులు నిలుపుదల చేసి మా స్వర్ణకారులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలోమండల స్వర్ణకార సంఘం అధ్యక్షులు చింతోజి బాలయ్య. సత్యం. కృష్ణమూర్తి. సంతోష్.. నారోజు రాజు. సత్యనారాయణ రమణ . హనుమయ్య చారి. చింతోజు శ్రీనివాస్ కిషన్. వెంగళం శ్రీనివాస్. స్వర్ణకారులు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాలు అధైర్యం చెంద వద్దుప్రభుత్వం ప్రతి ధాన్యపు గింజను కొంటుంది

**త్వరలోనే ధాన్యపు కొనుగోలు సమస్యలు పరిష్కరిస్తాం,**

**,రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న మేమున్నాం,**

**,మొలకెత్తినా రైతులు అధైర్య పడొద్దు,**

**ఒక్కటి రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి స్థాయిలో చేపడుతాం,**

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



రైతులు అధైర్యపడొద్దు ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని మండల ఏ ఎం సి చైర్మన్ రాములు నాయక్ అన్నారు గురువారం రోజు మండలంలోని వన్ పల్లి గ్రామం అంబేద్కర్ విగ్రహం వద్ద మండల ఎమ్మార్వో ముక్తార్ పాషా, ఏ ఎం సి వైస్ చైర్మన్ తో కలసి వన్ పల్లి గ్రామ రైతులతో నేరుగా మాట్లాడారు, ఈ సందర్భంగా ఏ ఎం సి చైర్మన్ రాములు నాయక్ మాట్లాడుతూ రైతులు అధైర్యం చెందావద్దని ధాన్యం కొనుగోలు ఆలస్యంగా జరిగిన మొలకెత్తినా సరే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ ఉన్న మాట వాస్తవమే నాని ప్రతి కొనుగోలు కేంద్రానికి లారీల అలాట్మెంట్ లేటు అవుతుందని,ధాన్యం గోదాంలల్లో దింపడానికి హమాలీల కొరత ఉందాని, రైస్ మిల్లార్లతో అధికారులు మాట్లాడుతున్నారని త్వరలోనే కొనుగోలు కేంద్రాల్లో తుకం ప్రారంభమై లారీలు వచ్చేలాగా చర్యలు చెప్పట్టి రైతులకు నష్టం జరుగకుండా చూస్తామని వివరించినప్పటికి ఎవ్వరో కొందరు ప్రజా ప్రభుత్వంపై వ్యతిరేకత సృష్టించి రైతులు ఆందోళన చేపట్టేలాగా చేస్తున్నారని అన్నారు ఈ నేల 27 న వరంగల్ లో జరిగే సభను దృష్టిలో ఉంచుకొని మండలంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రజల్లో వ్యతిరేకత చేస్తున్నారని మండిపడ్డారు అరుగలం కష్టపడి పండించిన పంట నష్టపోవాలని అన్నదాతకు అన్యాయం జరగాలని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానికి లేదని అన్నారు

## ఖాళీ బిందెలతో మహిళల నిరసన

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 9వ వార్డులో మంచినీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ మహిళలు గురువారము ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. కాలనీలో మంచినీరు రాక పలు అవస్థలు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. మంచినీటి సౌకర్యం కల్పించాలని పలుమార్లు పంచాయతీ సిబ్బందికి తెలిపిన తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తక్షణం నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాలనీకి చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు.

## వాణిజ్య లైసెన్స్‌తప్పనిసరిగా కలిగి ఉండాలి

**–జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**

**జనగామ టౌన్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త :**

జనగామ మున్సిపాలిటీ పరిధిలోని పలు దుకాణాలను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ గురువారం సందర్శించి ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా కొత్తగా నిర్మించిన మహేంద్ర షో రూంను పర్యవేక్షించి, సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే షో రూం కొలతలు తీయించి, సిబ్బందికి సూచనలు చేశారు. దుకాణాల యజమానులు వాణిజ్య లైసెన్స్ (అనుజ్ఞాపత్రం)ను తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. అదే విధంగా పాత వాణిజ్య లైసెన్స్‌లను కూడా పునరుద్ధరించుకోవాలని తెలిపారు.అదే విధంగా పురపాలక పరిధిలో నివాసానికి అనుకూలంగా లేని, శిథిలావస్థలో గల ఇళ్లకు పన్ను వస్తున్నటువంటి ఇళ్లను గుర్తించి, క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటే శ్వర్లు, ఇతర సంబం ధిత అధికా రులు, సిబ్బంది, తదిత రు లు పాల్గొన్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం



*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను గురువారము సన్మానించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో బైపిసి లో కీర్తన 989, ఎంపీసీలో అర్చన 922, సీఈసీ లో శ్రీజ 728, హెచ్ఈసిలో మీనాక్షి 749 మార్కులు సాధించారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో మలైకా 399, బైపీసీలో మనిషా 392, సీఈసీలో సౌమ్య 316, హెచ్ఇసి లో నందిని 276 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన ఈ విద్యార్థులను జిల్లా ఇంటర్ విద్యాధికారి శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు పుష్పగుచ్చాలి ఇచ్చి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆర్ శ్రీధర్, అధ్యాపకులు గజానంద్, శ్రీనివాస్, వెంకన్న, లింగం, కవితలు పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాల పనుల్లో ఎలాంటి జాప్యం జరగొద్దు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

సరస్వతి పుష్కరాల పనుల్లో ఎలాంటి జాప్యం జరగొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక అధికారులను ఆదేశించారు.గురువారం సరస్వతి పుష్కర పనుల ప్రత్యేక పర్యవేక్షణ అధికారులు, తహశీల్దార్, ఎంపిడిఓ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి పుష్కర పనులకు చాలా ప్రాధాన్యత ఇవ్వాలని పర్యవేక్షణ చేయలేక పోతే జిల్లా విడిచి వెళ్లాలని, జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి పనులు పర్యవేక్షణకు ఒక్కో జిల్లా అధికారికి పర్యవేక్షణ అధికారులుగా నియమించామని, ప్రతి రోజు పనులు పర్యవేక్షణ చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ రహిత పుష్కరాలు చేయడం మన లక్ష్యమని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అవగాహనకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యర్థాలు నిర్వహణకు ఇన్సినిరేటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.